నవభూమి
హైదరాబాద్
02 జులై,2025 బుధవారం | పేజీలు:18
www.epaper.navabhoomi.in






# తెలంగాణకు నీటి న్యాయం కావాలి

- గత పాలకుల బద్ధకమే సమస్య మూలం
- కృష్ణా, గోదావరి జలాలపై బీజేపీ, బీఆరెస్ కుట్ర బట్టబయలు
- రాచపుండు కేసీఆర్ సృష్టి, ప్రజల హక్కులకు మేం పోరాడతాం
- నీటి కేటాయింపులు రాజకీయ ఆయుధంగా మార్చారన్న సీఎం రేవంత్
- తెలంగాణ నీటి హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది
- నీళ్లు, న్యాయం, నిజం, రేవంత్ రెడ్డి బలమైన ప్రత్యుత్తరం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** నీళ్లకు నాగరికతకు ఎంత సంబంధం ఉందో.. నీళ్లకు తెలంగాణ ప్రజలకు అంతే సంబంధం ఉంది మిగతా విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నా నీళ్ల విషయంలో తెలంగాణ ప్రజలందరికీ ఏకాభిప్రాయం ఉంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వంలో కెసీఆర్, హరీష్ సాగునీటి మంత్రులుగా ఉన్నారు నిర్లక్ష్యమో.., అహంకారమో తెలియదు కానీ వారు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు గుదిబండగా మారాయి రాష్ట్ర విభజన సందర్భంలో నీళ్ల విషయంలో వివాదాలు తలెత్తుతాయని మన్మోహన్ సింగ్ రివర్ మేనేజ్మెంట్ బోర్డును ఏర్పాటు చేశారు 18 జూన్ 2015లో సమావేశంలో తెలంగాణ ప్రాంతానికి మరణశాసనం రాసి నీటి కేటాయింపులపై కెసీఆర్, హరీష్ సంతకాలు పెట్టి వచ్చారు. కల్వకుర్తి, పాలమూరు, ఎస్ఎల్బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి నిర్మాణాలను ఆనాటి ప్రభుత్వం పూర్తి చేయలేదు దీంతో తెలంగాణకు 299 టీఎంసీలను వాడుకోలేకపోయాం ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వల్లే ఆ నీటిని తెలంగాణ వాడుకోలేకపోయింది కేంద్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచన చేయలేదు కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతుల పట్ల కేసీఆర్, హరీష్ మరణశాసనం రాశారు.. గోదావరి బేసిన్ లో 1486 టీఎంసీలు ఉంటే 968 టీఎంసీలు తెలంగాణకు 518 టీఎంసీలు ఆంధ్రాకు కేటాయించారు తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కెసిఆర్ ధనదహంతో రీ ఇంజనీరింగ్ పేరుతో ఊరు పేరు అంచనాలు మార్చారు లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టుతో 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చారు బనకచర్లపై కేసీఆర్, హరీష్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు ఇలా అబద్ధాలు చెప్పడం వల్లే ఆ పార్టీ అధికారం కోల్పోయింది.. ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయింది.. ఇప్పుడు అభ్యర్థులే దొరకని పరిస్థితి ఇది నదుల పునరుజ్జీవనం కోసం కాదు బీఆరెస్ పునరుజ్జీవనం కోసం వారు మాట్లాడుతున్నారు అందుకే కెసిఆర్ అండ్ కో%ా% బనకచర్లను ఒక భూతంగా చిత్రీకరించాలని క్షుద్ర రాజకీయాలు, కుట్రలు చేస్తుంద్రు 3 వేల టీఎంసీలు వరద జలాలు ఉన్నాయని కేసీఆర్ కు ఏ దేవుడు చెప్పిండో కానీ.. చంద్రబాబు దీన్ని అదనుగా తీసుకున్నారు అసలు ఈ రాచపుండు సృష్టించిందే కేసీఆర్ చంద్రబాబు ప్రపోజల్ కు కొనసాగింపుగా ఇదే ప్రజా భవన్ లో జగన్ కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి కెసిఆర్ గోదావరి జలాలు తీసుకుపొమ్మన్నారు మా ఇంటికొస్తే ఏం తెస్తావ్.. మీ ఇంటికొస్తే ఏం ఇస్తావ్ అనే విధానంతో వారు ముందుకెళ్లారు గోదావరి బేసిన్ లో తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయినతరువాతే మిగులు జలాల లెక్క తేలుతుంది. మిగులు, వరద జలాల లెక్క తేలాలంటే ఇరు రాష్ట్రాలు చర్చించుకోవాలి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, నాకు రాయలసీమ రొయ్యల పులుసుతో పనిలేదు%ా% తెలంగాణ ప్రజల హక్కులతోనే పని ఇందుకోసం న్యాయమైన విధానంతో ఎక్కడైనా కొట్లాడేందుకు మేం సిద్ధంగా ఉన్నాం కృష్ణా బేసిన్ లో మేం కట్టుకునే ప్రాజక్టులకు ఏపీ అభ్యంతరాలు చెబుతోంది నికర జలాల కేటాయింపు ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు అభ్యంతరాలు ఎందుకు మీరు కూడా ముందుకొచ్చి సహకరించాలి కదా ఏపీ సీఎం ఇది ఒకవైపు నుంచి వెళితే సమస్య పరిష్కారం కాదు చర్చలతోనే పరిష్కారమవుతుంది పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం లిటిగేషన్లు పెడుతోంది

ఇన్ని మాటలు మాట్లాడుతున్న కిషన్ రెడ్డి ఎందుకు ఈ విషయంలో బాధ్యత తీసుకోరు? ఈ వివాదాన్నిపెంచి బీఆరెస్ పార్టీని బతికించుకుని రాజకీయ లబ్ధి పొందాలనుకుంటోంది వాళ్ల ఆరాటం నీటీ కేటాయింపుల కోసం కాదు.. ఇదొక రాజకీయ వ్యూహం వ్యూహాత్మక ఎత్తుగడలతో అంతరించి పోతున్న బీఆరెస్ ను పునరుజ్జెవింపజేసేందుకు వీళ్ల ఆరాటం తద్వారా బీఆరెస్ ను బతికించి రాజకీయ లబ్ధి పొందాలన్నదే బీజేపీ వ్యూహం దీనిపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలి ప్రజలకు నిజాలు చెప్పకపోతే వాళ్లు చెప్పే అబద్ధాలే నిజమనుకుంటారు హరీష్ రెండురోజులు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెడదాం ఒక రోజు కృష్ణా బేసిన్ పై, ఇంకో రోజు గోదావరి బేసిన్ పై చర్చ పెడదాం స్పీకర్ ఫార్మాట్ లో స్పీకర్ కు లేఖ రాయండి ఈ రాచపుండును తెలంగాణ ప్రజలకు అంటగట్టింది ఎవరో తెలాల్సిన అవసరం ఉంది మన శాశ్వతమైన నీటి హక్కులను సాధించుకునేందుకు స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాలి కెసీఆర్ తో పంచాయతీ కాదు.. మన హక్కులను ఎలా సాధించుకోవాలో తెలిపేందుకే ఈ సమావేశం మన ఫోకస్ అంతా కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీ పై పెట్టాలి

బీజేపీ పరోక్షంగా బీఅరెస్ ను బతికించేందుకు ప్రయత్నం చేస్తోంది ఇందుకు కిషన్ రెడ్డి పరోక్షంగా సహకరిస్తున్నారు కిషన్ రెడ్డి మాట్లాడే ప్రతి మాట కేటీఆర్ ఆఫీస్ నుంచే వస్తుంది కిషన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అనుమానాలు కలిగిస్తోంది తెలంగాణ ప్రజల అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత కిషన్ రెడ్డిపై ఉంది రాష్ట్రాల హక్కులను కాలరాయడానికి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇవ్వలేదు బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు విజ్ఞప్తి చేస్తున్నా మీ ముందున్న మొట్టమొదటి సమస్య గోదావరి నదీ జలాల సమస్య బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మొట్టమొదటి కార్యాచరణ తీసుకుని ప్రధాని దృష్టికి తీసుకెళ్లండి ఇందుకు కావాల్సిన సమాచారం మా మంత్రులు అధికారులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు

# ఫార్మా కంపెనీలో బాయిలర్ పేలుళ్లు

- తీవ్రంగా గాయపడ్డ ఓ కార్మికుడి పరిస్దితి విషమం
- స్థానిక ఆస్పత్రికి తరలింపు..చికిత్స పొందుతున్న కార్మికుడు
- ప్రమాదం విషయాలను గోప్యంగా ఉంచిన యాజమాన్యం










**మేడ్చల్– జూలై 1:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా పెను విషాదం మిగిలించిన పాషామైలారంలో ఫార్మా కంపెనీ లో కెమికల్ పేలిన ఘటన తరహాలోనే మేడ్చల్ పరిధిలో ఓ కంపెనీ లో పేలుడు సంభవించింది .స్థానికుల వివరాల ప్రకారం మేడ్చల్ పారిశ్రామిక వాడలో ఆల్కలాయిడ్ కంపెనీ లో బాయిలర్ పేలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. షాపూర్ కు చెందిన గన్నారం శ్రీనివాస్ రెడ్డి గత 12 సంవత్సరాలు గా కంపెనీ లో పని చేస్తున్నా డు .మంగళవారం ఉదయం కంపెనీ లో ఉన్న బాయిలర్ ఒకసారిగా లడంతోకుప్పకూలిపోయాడు .దీంతో కంపెనీ లోని తోటి కార్మికులు శ్రీనివాస్ రెడ్డి ను స్థానికంగా ఉన్న ప్రైవేట్హాస్పిటల్కుతరలించారు.శ్రీనివాస్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయాని కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచుతున్న తెలుస్తుంది.భారీపేలుడు శబ్దంఉదయం 10 సమయంలో బైలర్ పేలడంతో పెద్ద శబ్దం వచ్చిందని తోటి కార్మికులు తెలిపారు., కంపెనీ పైరేకులు, ఫైనల్ బోర్డు ఎగిరి పడ్డాయి. ఆ సమయంలో బాయిలర్ వద్ద డ్యూటీ చేస్తున్న గన్నవరం శ్రీనివాస్ రెడ్డి రెండు కాళ్లు ఫ్యాక్చర్ అయ్యాయని, తలకు చేతులకు కార్యాలయాయని వారు తెలిపారు.ఈ కంపెనీకి ఫైర్ సేఫ్టీలేద్ఆల్కలాయిడ్ కంపెనీ కి ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికులకు ఎలాంటి హెల్త్ కార్డులు ఇవ్వలేదని, బైలర్ పేలిన ఘటనలో గాయపడ్డ కార్మికుడు శ్రీనివాస్ రెడ్డికి వైద్య ఖర్చులను కంపెనే భరించాలని తోటి కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏసీబీ వలలో తహసీల్దార్

- భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 10,000 లంచం
- ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన తహసీల్దార్
- రంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసిన లంచం వ్యవహారం
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ తహసీల్దార్, అటెండర్
- భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా అరెస్ట్
- తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున, అటెండర్ యాదగిరిపై కేసు నమోదు

7



## సిగాచి పరిశ్రమపై కేసు నమోదు

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనపై కేసు నమోదు అయింది. ఈ ప్రమాదంలో సుమారు 40 మందికి పైగా కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో బిఎన్ఎస్ 105, 110, 117 సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. బిడిఎల్ భానూర్ పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేశారు.

## మృతి చెందిన కార్మికుల కుటుంబీకులకు తక్షణ ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

### 13 మంది మృతి చెందిన కార్మికుల గుర్తింపు

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయం కింద లక్ష రూపాయలు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మంగళవారం అందజేశారు. అగ్ని ప్రమాద ఘటనలో 36 మంది కార్మికులు మృతి చెందగా ఇప్పటివరకు 13 మంది కార్మికులను గుర్తించారు. వారి మృతదేహాలకు పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కార్మికుల కుటుంబ సభ్యులకి అప్పగించారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ తరపున తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు కలెక్టర్ అందజేశారు

## అనుమతి లేని విల్లాస్‌లను ధ్వంసం చేసిన మున్సిపల్ అధికారులు



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చిత్రపురి కాలనీలో అనుమతులు లేని విల్లాసులపై మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాల విల్లాసులను నీలమట్టం చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి సంతోషి సింగ్ అధికారులు మున్సిపాలిటీ కమిషనర్ సూచన మేరకు అనుమతులు లేని విల్లాలు నిర్మిస్తే కూల్చివేతలు జరుగుతాయని హెచ్చరించారు

## ఎస్ఎస్‌డి గ్రామర్ స్కూల్‌లో సురభి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం యస్.యస్.డి గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా స్నేహితులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, స్రవంతి, వై. భాస్కర్ రెడ్డి, గోపాల్ రావు, వేణు తదితరులు పాల్గొన్నారు. రవీందర్ రావుకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా, ఆయుష్షుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, టీచర్లు, స్థానికులు ఈ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు





# క్రీడల్లో తెలంగాణ స్థాయిని పెంచుతాం

- రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- హకింపేట స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన మంత్రి





**శామీర్‌పేట, జులై 01 (నవభూమి ప్రతినిధి) :** క్రీడల్లో తెలంగాణ స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం తూముకుంట మున్సిపాలిటీ హకింపేట పరిధిలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హకింపేట స్పోర్ట్స్ స్కూల్ క్రీడాకారులు దేశం కోసం ఆడే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గతంలో విధంగా కాకుండా క్రీడాకారులకు నాణ్యమైన భోజనాన్ని నాణ్యమైన ఆటను అందించి మార్పు కనిపించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తాను క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎంతో ఉత్సాహంగా ఇక్కడికి రావడం జరిగిందని కానీ తాను ఊహించిన విధంగా కనిపించడం లేదని నిరుత్సాహం చెందారు. స్పోర్ట్స్ స్కూల్ నుండి బయటికి వెళ్లిన క్రీడాకారులు ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదివిన విద్యార్థులకు ఉన్నంత విలువ పెరిగేలా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇకపై మార్పు కనిపించే విధంగా ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రీడాశాలలో మార్పు తెచ్చేందుకు ప్రతినెల సందర్శిస్తానని, క్రీడా శాఖ మంత్రిగా తన శాఖకు న్యాయం చేకూరుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, ఎస్‌ఓడి మమత, కోచ్ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న పఠాన్‌చెరు శాసనసభ్యులు జిఎంఆర్

- కొడకంచి అంగన్వాడి కేంద్రానికి లక్ష రూపాయలు
- జిన్నారం ఎస్టి గురుకుల పాఠశాల మౌలిక వసతులకు 87 వేల రూపాయలు
- కొర్లకుంట చిత్తారమ్మ ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళం
- త్వరలోనే 28 లక్షల రూపాయల సొంత నిధులతో చిత్తారమ్మ ఆలయ పనులు పూర్తి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జిన్నారం మండలం కొర్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయానికి గతంలో 26 లక్షల రూపాయల సొంత నిధులు అందించగా.. మిగిలిన పనుల కోసం మంగళవారం మరో రెండు లక్షల రూపాయలు అందించారు. అదే విధంగా.. జిన్నారంలో నిర్మిస్తున్న శివాజీ స్టేడియం బోర్డ్ ఏర్పాటు కోసం 37 వేల రూపాయలు, జిన్నారం పరిధిలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో మంచి నీటి పైపులైన్లు, ఎర్తింగ్ పనుల కోసం 90 వేల రూపాయలను అందించారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు జనార్ధన్, శివరాజ్, ఆంజనేయుల సమక్షంలో సంబంధిత ప్రతినిధులకు డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులచే దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళు న్నామని తెలిపారు. కొడకంచి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి సెంటర్ భవన నిర్మాణ పనులను ప్రతిఘటన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే ఆగస్టు నెలలో వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి సర్దార్ పటేల్ నగర్ నాలాలపై స్లాబ్ వెయ్యొద్దని స్థానికుల డిమాండ్

- మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో డీసీని కలిసి విజ్ఞప్తి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ స్ట్రీట్ నెంబర్ రెండు లో నాలా పై పైకప్పు (స్లాబ్) తొలగించి మళ్లీ నూతనంగా 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు (స్లాబ్) నిర్మిస్తున్నారని ఈ విధంగా నిర్మాణం జరిగితే వర్షాకాలంలో వరద నీటి నీటి ప్రవాహం పెరిగి కాలనీ లోని స్ట్రీట్ నెంబర్ 1,2 %డ% 3 లో ఉన్న ఇళ్లలోకి నాలా నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించి కాలనీలను ముంచేస్తుంది అని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి సర్దార్ పటేల్ నగర్ నాలా పై స్లాబ్ వెయ్యొద్దని డిమాండ్ చేస్తూ మంగళవారం మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎం జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు తరలివెళ్లి మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి రాజును కలిసి పరిస్థితిని వివరించారు ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ స్థానిక పరిస్థితులు ప్రజల అభిప్రాయం మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో కమల్, శ్రీధర్ రెడ్డి, జాకబ్, జలాల్ భాయ్,శ్రీకాంత్, నీలం సతీష్,విశ్వనాథం, బాబన్న , ఇర్ఫాన్,జమాల్ , మధు స్వాతి, పుష్పమ్మ , అనిత, నరసమ్మ, ఏమీనా , లలిత, అనురాధ, పద్మ, బుజ్జి, రాణి, మణియమ్మ , స్వరూప, స్వప్న, మధు, ముంతాజ్,జయమ్మ,, లేఖ,అనురాధ,శిల్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మణికొండ తిరుమల హిల్స్ పార్కును అద్భుతంగా చేస్తాం కస్తూరి నరేందర్

### మున్సిపాలిటీలోని అన్ని పార్కులను అభివృద్ధి చేసే లక్ష్యం: కస్తూరి నరేందర్





**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** మణికొండ మున్సిపాలిటీలోని తిరుమల హిల్స్ పార్కును సందర్శించిన మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కస్తూరి నరేందర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో గతంలో పార్కులో అభివృద్ధికి ఎంతో కృషి చేశాం ఇప్పుడు కూడా తిరుమల హిల్స్ పార్కును కూడా అదే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు అధికారులతో మాట్లాడి ఒక ప్రణాళికతో అభివృద్ధి పర్చే విధంగా ముందుకు సాగుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ మాజీ కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్ కాలనీ సభ్యులు డాక్టర్ అవినాష్ భారత్ శ్రీనివాస్ కాంతారావు అనురాధ సుభాష్ నారాయణ రంగాచారి కాలనీవాసులు పాల్గొన్నారు

## సీగాచి పరిశ్రమలో గాయపడిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి




**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్‌చెరు నియోజకవర్గంలోని పాశమైలారం సీగాచి పరిశ్రమలో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదం ఘటనలో గాయపడిన బాధితులను మంగళవారం ఎమ్మెల్సీ కవిత ,భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ధ్రువ ప్రైవేట్ ఆసుపత్రిలో భాదితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్సలు, ఆరోగ్య సేవల నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన అన్ని సహాయాన్ని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, తీవ్రంగా గాయపడిన వారికి వెంటనే న్యాయం జరగాలనీ, బాధితుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముందస్తు అరెస్టులకు ఖండన

- సీపీఎంనేతల అరెస్టులకు పాల్పడిన ప్రభుత్వం
- అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
- ప్రజా ప్రభుత్వంలో అరెస్టులా
- చనిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటన చేయాలి




**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పఠాన్ చెరుకు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా ముందస్తుగా సిఐటియు, సిపిఎం నాయకులను జిల్లాంతట అరెస్టులు చేయడమేతాని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య తీవ్రంగా ఖండించారు.అమీన్ పూర్ లో ఆయనను మంగళవారం ఉదయం ముందస్తు అరెస్ట చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్ పూర్, పటాన్ చెరు, సంగారెడ్డి, సదాశివపేట, కొండాపూర్ తదితర ప్రాంతాలలో ఈరోజు సీఐటీయూ, సిపిఎం నాయకులను అరెస్ట చేయడం జరిగిందని అన్నారు .ఈ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్టులకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడడం అత్యంత దుర్మార్గమైన విషయమని ఆయన అన్నారు. పరిశ్రమలో ప్రమాదం జరిగి అనేకమంది చనిపోతుంటే అరెస్టులు చేయడం ఏమిటని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ముందస్తు అరెస్టులు చేసిన వాళ్లకు భవిష్యత్తు లేకుండా జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈప్రభుత్వం ప్రజల కోసం ఉన్నదని, ప్రజలను ఆదుకుంటుందని, ప్రజా సమస్య నిర్భయంగా చెప్పచ్చని అంటూనే మరోపక్క నిర్బంధ విధించడం మంచిది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ ముందస్తుల అరెస్టులను తెలంగాణ రాష్ట్రంలో మానుకోవాలని, అలాగే మరణించిన కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# నల్లచెరువును ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాం

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్
- చెరువు స్థలాన్ని కొందరు మాజీ నాయకులు కబ్జా చేసి, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అమ్ముకున్నారు
- హైడ్రా కమిషనర్ చెరువు కబ్జా విషయాన్ని అధికారికంగా గుర్తించారు
- ఎఫ్‌టిఎల్ పరిధిలో డాక్యుమెంట్లు కలిగి ఉంటే, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురండి





**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి) :** నల్లచెరువు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, దానిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాం అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కూకట్‌పల్లి నల్లచెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడిన రమేష్, చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తూ వాకింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్, గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కోట్లు ఖర్చు చేసి సుందరీకరణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండవని ఆయన స్పష్టం చేశారు.

ఇప్పటి వరకు చెరువు స్థలాన్ని కొందరు మాజీ నాయకులు కబ్జా చేసి, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. 33 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు చాలా భాగం కబ్జాకు గురైందని, భవిష్యత్తులోనైనా మిగిలిన భాగాన్ని కాపాడేందుకు ఈ అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నాం అని వెల్లడించారు. ఎఫ్.టి.ఎల్. పరిధిలో ఎవరైన సరైన డాక్యుమెంట్లు కలిగి ఉంటే, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. గతంలో హైడ్రా కమిషనర్ కూడా చెరువు కబ్జా విషయాన్ని అధికారికంగా గుర్తించినట్టు గుర్తుచేశారు. చెరువులు, ప్రభుత్వ భూములు కాపాడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మైనారిటీ, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఇబ్రహీంపట్నం, జులై 1 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని వినోభనగర్ లో ఉన్న స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థుల వసతి గృహంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సొప్పరి రవికుమార్ (టోనీ), కాంగ్రెస్ సేవాదళ్ మున్సిపల్ అధ్యక్షులు జమాల్ పూర్ శ్యామ్ లాల్ మాట్లాడుతూ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, అనేక ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్మాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు



# సిగాచి పరిశ్రమ పేలుడు ఘటన బాధాకరం

■ వైఎస్ఆర్సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు



**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి–** సిగాచి పరిశ్రమ పేలుడు ఘటన అత్యంత బాధాకరమణి పరిశ్రమను సందర్శించిన వైఎస్ఆర్సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు అన్నారు.పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడిలోని సిగాచి పరిశ్రమను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న ఉదయం 8 గంటల ప్రాంతంలో రియాక్టర్ పేలి పూర్తిగా పరిశ్రమ ధ్వంసం కావడం జరిగింది.ధ్వంసంలో సుమారు 42 మంది వరకు ఇప్పటివరకు చనిపోయారు అంటూ ఇక్కడ యాజమాన్యం వారు చెప్తున్నారు. ఇంకా మిగతా వారు ఆ బిల్డింగ్ లో శిథిలావస్థలో శిథిలాలలో చిక్కుకొని ఉండొచ్చని జెసిబిల సాయంతో తీయడం జరుగుతుంది ఇలాంటి ఘటన నన్ను తీవ్రంగా కలిసి వేసిందని చనిపోయిన వారి కుటుంబాలకు ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వచ్చి కోటి రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తానని చెప్పడం జరిగింది ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మరణించిన వారి కుటుంబాలకు నా యొక్క ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని అన్నారు.వారి కుటుంబాలకు మనోధర ధైర్యాన్ని కల్పించి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటూ ఏవైతే బాధితులు ఉన్నారో చెప్పిన మాట ప్రకారం వారికి నష్టపరిహారం అందజేయాలని అక్కడ చనిపోయిన వారి బంధువుల బాధలు చూసి చలించిపోయానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మరొకసారి చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని ఆయన తెలిపారు

## ప్రఖ్యాత ఇంద్రజాలికుడు రచయిత వ్యక్తిత్వ వికాసం నిపుణుడు మానసిక వైద్యుడు, డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మృతి పట్ల ముఖ్యమంత్రి సంతాపం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మానసిక వైద్యుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఇంద్రజాల విద్య ద్వారా మూఢ నమ్మకాల నుంచి ప్రజలను జాగృతం చేయడంలో పట్టాభిరామ్ ఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. తన ఇంద్రజాల విద్య ద్వారా అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేసిన పట్టాభిరామ్ లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. పట్టాభిరామ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్

**ఆమె నుంచి రూ.30,000 నగదు, బాధితుడి మ్యుటేషన్ ఫైల్‌ను స్వాధీనం చేసుకున్న ఏసిబి అధికారులు**



**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి) :** ఆస్తి మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటుండగా ఓ మహిళా ప్రభుత్వాధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఘటన కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని మూసాపేట సర్కిల్‌లో చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం, ఓ వ్యక్తి తన ఆస్తికి మ్యుటేషన్ చేయించుకోవాలని మూసాపేట సర్కిల్ ఆస్తి పన్ను విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ సునీతను ఇటీవల సంప్రదించాడు. దీంతో సునీత, సంబంధిత పత్రాలు ఇవ్వాలంటే రూ.80,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసింది. బాధితుడు బతిమిలాడినా కనీసం రూ.30,000 ఇవ్వాలని అంగీకరించి, తక్కువ మొత్తానికి ఒప్పుకోవడమే లేదని తెగేసి చెప్పిందని అధికారులు తెలిపారు. ఆమె వేధింపులకు వేగలేక బాధితుడు వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాడు. అధికారులు జాగ్రత్తగా ట్రాప్ ఏర్పాటు చేసి, ఈ రోజు మధ్యాహ్నం బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా సునీతను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె నుంచి రూ.30,000 నగదు, బాధితుడి మ్యుటేషన్ ఫైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మండల నాయకులు

**శామీర్‌పేట, జులై 01 (నవభూమి ప్రతినిధి) :** రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు రాంచందర్ రావును బిజెపి మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు రాంచందర్ రావును కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేశం పవన్ గౌడ్, శివ, వర ప్రసాదరెడ్డి, కార్తీక్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# 4న ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

■ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్

■ నిజామాబాద్‌లో జరిగిన నేతలు, కార్యదర్శులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న బండి





**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి) :** ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఉద్దేశించి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశాన్ని ముందస్తుగా విజయవంతం చేసేందుకు మంగళవారం నిజామాబాద్‌లో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లాలోని నేతలు, కార్యదర్శులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి టీపీసీసీ ఇన్‌చార్జిగా నియమితులైన బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జూలై 4న జరగనున్న జై బాపూ జై భీమ్ జై సాంవిధాన్ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఆయనను ఘనంగా ఆహ్వానించేందుకు నిజామాబాద్ జిల్లాకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి నేతలు, యువజన నాయకులు, మహిళా విభాగం, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 70 వసంతాలు పూర్తి చేసుకున్న ఎస్‌బీఐ

■ శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి) :** దేశంలో బ్యాంకింగ్ రంగానికి మెరుగైన సేవలు అందిస్తూ అగ్రస్థానంలో నిలిచిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 70 ఏళ్ల విజయయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం కూకట్‌పల్లి పి బి బి బ్రాంచ్‌లో బ్యాంక్ మేనేజర్ పీ. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో 70వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు కేక్ కట్ చేసి, బ్యాంకు సిబ్బందికి, ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ ఆర్థిక వ్యవస్థలో ఎస్‌బీఐ కీలక భూమిక పోషిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచే కాదు, పట్టణాల్లోనూ అగ్రగామిగా నిలిచిన ఈ బ్యాంకు నిరంతర అభివృద్ధికి శ్రమిస్తున్న ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడి నిర్మాణం కోసం విరాళం

## ఆధ్యాత్మిక హిందూ ధర్మం ప్రతి ఒక్కరికి ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో నూతనంగా పోచమ్మ అమ్మవారి టెంపుల్ నిర్మాణ కోసం శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తన తన సొంత నిధులతో 50 వేల రూపాయలు టెంపుల్ నిర్మాణం కోసం అందజేశారు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాలకు గాని హిందుత్వం సంబంధించిన ఆధ్యాత్మిక ధర్మం కోసం ప్రతి ఒక్కరి కృషి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మంగళారం జంగయ్య పోచయ్య రత్నం కృష్ణ కొత్త రాకేష్ దర్శన్ రఘు సత్యం రామచంద్రయ్య శ్రీరాములు, గ్రామ లో ఉన్న నాయకులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్‌చెరు నియోజకవర్గంలోని వావిలాల గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. మన సంప్రదాయాలు, ఆచారాలు మన సమాజానికి ఐక్యతను, శాంతిని ప్రసాదిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అవని వారధి చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ

**ఉప్పల్ -నవభూమి:** అవని వారధి చారిటబుల్ ట్రస్ట్,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కౌండిన్య భవన్లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



## ప్రభుత్వ బీమా పథకాలపై రుద్రారంలో అవగాహన సదస్సు

# ఆన్‌లైన్ మోసాలపై హెచ్చరికలు

**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు నిర్వహించిన ఒక అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్బివై), జన్ ధన్ యోజన, అటల్ పెన్షన్ యోజన (ఎపివై) మరియు ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) ఖాతాల గురించి గ్రామ సభ్యులకు అవగాహన కల్పించారు. సదస్సులో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, చీఫ్ మేనేజర్, డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డి ఎం) సంగారెడ్డి పాల్గొని ప్రభుత్వ బీమా పథకాల ప్రాముఖ్యతను, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా తక్కువ ప్రీమియంతో అధిక బీమా రక్షణ కల్పించే ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన గురించి, ఆర్థిక సేవలు అందరికీ అందుబాటులోకి తెచ్చే జన్ ధన్ యోజన గురించి, మరియు వృద్ధాప్య భద్రత కల్పించే అటల్ పెన్షన్ యోజన గురించి కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఒకటైన ఆన్‌లైన్ మోసాలు గురించి కూడా అధికారులు వివరంగా వివరించారు. ఆన్‌లైన్ మోసాలను ఎలా గుర్తించాలి, వాటి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మరియు మోసాలకు గురైనప్పుడు ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంక్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సమావేశం



అనంతరం, ఎల్‌డీఎం సంగారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మరియు గ్రామ పెద్దలు పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని అందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో మాజీ సర్పంచ్ సుదీర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బ్యాంకు (ఎల్ డీ ఎమ్) అధికారి నర్సింగ్ రావు, రీజినల్ మేనేజర్ హరీష్, రుద్రారం బ్యాంకు మేనేజర్ అనుపమ,జిల్లా స్వయం సహాయక బృందాల, కమ్యూనిటీ గ్రూప్ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంక్ అధికారులు అందించిన విలువైన సమాచారం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు

# బాలానగర్ ఫ్లైఓవర్‌పై వరుస ప్రమాదాలు

## ■ ఒకరు మృతి, ఎస్సైకి కాలి గాయాలు



**కూకట్‌పల్లి , జూలై 1 (నవభూమి ప్రతినిధి):** బాలానగర్ ఫ్లైఓవర్‌పై మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న వరుస రోడ్డు ప్రమాదాలు విషాదాన్ని మిగిల్చాయి. ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై తీవ్రంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం, జూలై 1న తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో డయల్ 100కు సమాచారం అందింది. బోయినపల్లి నుండి కూకట్‌పల్లివైపు వెళ్తున్న ఓ కారు (టీఎస్08 యు ఈ 1029) బాలానగర్ ఫ్లైఓవర్‌పై నడుచుకుంటూ వెళ్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. కారును సయద్ జాఫర్ (49) అనే వ్యక్తి నిర్లక్ష్యంగా నడిపినట్లు తెలుస్తోంది. అతడు తుర్కపల్లి, షామీర్‌పేట్‌కు చెందినవాడిగా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ప్రొబిషనరీ ఎస్సై ఎస్. వెంకటేశం (40) సంఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహిస్తున్న క్రమంలో, మరో ప్రమాదం చోటుచేసుకుంది. అదే మార్గంలో కండ్లకోయ నుంచి మాధాపూర్ వెళ్తున్న డీసీఎం వాహనం (టీఎస్12 యుడి 3937) సోనీ గోండ్ (22) అనే





డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపినందున, సంఘటన స్థలంలోని అంబులెన్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎస్సై వెంకటేశం కుడికాలు కు తీవ్రంగా గాయమైంది. వెంటనే అంబులెన్స్ ద్వారా వెంకటేశంను బీబీఆర్ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఉదయం 4:20 గంటలకు మాధాపూర్ యశోదా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ రెండు ప్రమాదాలపై కేసులు నమోదు చేసి బాలానగర్ పోలీసులు విచారణ చేపట్టారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు.

**పోలీసు అధికారుల పరామర్శ, చికిత్సకు పూర్తి సహాయం**

వైద్యం పొందుతున్న వెంకటేశంను బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు పరామర్శించారు. బాధిత ఎస్సైకు పూర్తిస్థాయి వైద్య సహాయం అందించేందుకు పోలీసు శాఖ తక్షణ చర్యలు ప్రారంభించినట్టు తెలిపారు

# ప్రత్యక్ష దైవం స్వరూపులు వైద్యులు

## ■ డాక్టర్లకు సన్మానం





**కుత్బుల్లాపూర్ - జూలై 1:(నవభూమి ప్రతినిధి)** హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులకు సన్మానం. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ మాట్లాడుతూ మనకు జన్మ తల్లి ఇస్తే, పునర్జన్మ వైద్యులు ఇస్తారని అన్నారు. వైద్యో నారాయణ హరి. వైద్యులు మన ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవ స్వరూపాలు అని అన్నారు. డాక్టర్సత్యనారాయణరిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ బస్తీ దవఖాన డాక్టర్ శృతి విద్య, ఫిజియోథెరపిస్ట్ జాహ్నవి గంగవరపు, డాక్టర్ శోభన్ బాబులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సమితి, జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే, మదర్ థెరేస ఫౌండేషన్ శ్రవణ్ కుమార్,హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ కోశాధికారి మైసా దేవి, సభ్యులు సాజిత్, సుభాష్ ఇతరులు పాల్గొన్నారు..

## మాదారంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేతల సమీక్షా సమావేశం

### జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరగబోయే సభను విజయవంతం చేయాలి

### పఠాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్న నేపథ్యంలో, సభను విజయవంతం చేయడం లక్ష్యంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంగళవారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో మాదారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాట మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే సభ రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలవబోతుందని, పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు

## 4న నగరానికి ఖర్గే రాక

### భారీ ఏర్పాట్లపై గాంధీభవన్‌లో సమావేశం

### సన్నాహక సమావేశానికి హాజరైన పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఈనెల 4న నగరానికి రానున్నారు. జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది.నగరంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనం, బహిరంగ సభకు ఖర్గె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా మంగళవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సభను విజయవంతం చేసేందుకు నాయకులకు మహేష్‌కుమార్‌గౌడ్ దిశానిర్దేశం చేశారు.గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఈ కర్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## ఆలయాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం

**ములుగు-నవభూమి:** ములుగు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది.

# హస్తినలో ధూంధాంగా లాల్ దర్వాజ బోనాలు

### ■ విదేశీయులను సైతం ఆకట్టుకున్న తెలంగాణ సంస్కృతీ శోభ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** మంగళ వారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో లాల్ దర్వాజా బోనాలు రెండో రోజు ధూంధాంగా జరిగాయి.నిన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు వర్మ చేతుల మీదుగా ప్రారంభమయిన లాల్ దర్వాజ బోనాల రెండవ రోజు ఉత్సవాల్లో భాగంగా నేడు ఇండియా గేట్ నుండి తెలంగాణ భవన్ వరకు మహంకాళి అమ్మవారి ఘటాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక నృత్యాల మధ్య అత్యంత అట్టహాసంగా నిర్వహించబడింది.

ముందుగా సింహవాహినీ ఆలయ కమిటీ సభ్యులు ఇండియా గేట్ వద్ద అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ భవన్ రెసిడెంట్ కమీషనర్ డా.శశాంక్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం 150 మంది సాంస్కృతిక శాఖ కళాకారుల సంప్రదాయ పూర్వక డప్పుల మోతలు, పోతురాజుల ఆటలు,ఒగ్గుడోలు కళాకారుల నాట్యాలు,పూర్ణ కుంభాల మధ్య సాగిన అమ్మ వారి ఘటాల ఊరేగింపు ఇండియా గేట్ వద్ద ఉన్న వివిధ రాష్ట్రాల ప్రజలతో పాటు అక్కడకు వచ్చిన విదేశీయులను సైతం విశేషంగా ఆకర్షించింది.పలువురు విదేశీయులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షిస్తూ, బోనాల పండుగ వైభవాన్ని ఫోటోలు, వీడియోల రూపంలో బంధించడమే కాదు, తెలంగాణ కళారూపాలపై ప్రశంసలు కురిపించారు. ఊరేగింపు అనంతరం తెలంగాణ భవన్‌లో ఘట స్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. తెలంగాణ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో పాల్గొనడం, కళాకారుల వాయిద్యాలతో కూడిన సాంస్కృతిక నృత్యాలు, పోతురాజుల ఆటలతో తెలంగాణ భవన్ వాతావరణం ఉత్సాహ భరితంగా మారింది. ఈ సందర్భంగా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ "ఇండియా గేట్ వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రదేశంలో బోనాల ఊరేగింపును నిర్వహించడం మా అందరికీ గర్వకారణం.

తెలంగాణ పౌరులు మాత్రమే కాకుండా, ఢిల్లీలోని ఇతర రాష్ట్రాలవారు, విదేశీయులకూ మన సంస్కృతిని పరిచయం చేసే అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు.రేపటి రోజు ఉదయం కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తో పాటు మరొకొందరు ప్రముఖులు హాజరు కానున్నారు " అని పేర్కొన్నారు.చివరి రోజు వేడుకలు జూలై 2, 2025 ఉదయం 11:00 గంటలకు: అమ్మవారికి బం బోనం సమర్పణ, సంప్రదాయ పూజలు. సాయంత్రం 6:00 గంటలకు: సాంస్కృతిక కార్యక్రమాలతో బోనాల మహోత్సవ ముగింపు. తెలంగాణ కళారూపాలను ప్రతిబింబించే సాంస్కృతిక నృత్యాలు దాదాపు 150 మంది కళాకారులు పాల్గొంటున్నారు. స్థలం: అంబేద్కర్ ఆడిటోరియం, తెలంగాణ భవన్ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ శాఖ,సాంస్కృతిక శాఖ, ముఖ్యంగా న్యూఢిల్లీ లో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి. జితేందర్ రెడ్డి, రెసిడెంట్ కమిషనర్ డా. శశాంక్ గోయల్ ఇతర అధికారులకు దేవాలయ కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ అధికారులు ,ఇతర సిబ్బంది,ఢిల్లీలోని తెలుగు ప్రజలు, కళాకారులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు













# ఘనంగా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జన్మదిన వేడుకలు

### ■ కమ్మగూడ ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ








**అబ్దుల్లాపూర్ మెట్, జులై 1 (నవభూమి ప్రతినిధి):** టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా కుమారుడు కొత్తకుర్మ తిలక్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ శ్రీశ్రీ నగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీతో పాటు పాఠశాల కోసం సౌండ్ బాక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ తిలక్ మాట్లాడుతూ తన తండ్రి డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కొత్తకుర్మ తిలక్ ను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కొత్తకుర్మ సత్తయ్య మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, అనేక ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కాంగ్రెస్ నాయకుడు మేతరీ శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండి ఇంతియాజ్ సేవలు ప్రశంసనీయం : మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా గతంలో సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఎం.డి ఇంతియాజ్ అహ్మద్ వీడ్కోలు సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ... బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎండి ఇంతియాజ్ అహ్మద్ అందించిన సేవలను కొనియాడారు. విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మున్సిపల్ నాయకులు చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, ధనరాజ్ పాల్గొన్నారు.


# గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొనాలి



**హైదరాబాద్ - జూలై 1:(నవభూమి ప్రతినిధి)** గాంధీ భవన్ లో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఈ నెల జులై 4న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి అధ్యక్షులసమ్మేళనంలోపాల్గొంటున్నారు తద్వారా గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గార్ల అధ్యక్షతన జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ లు, నియోజకవర్గం ఇంచార్జ్ లు, జిల్లా టీపీసీసీ ఇంచార్జ్ లు, జిల్లా కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు

# రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న బిజెపి నాయకులు రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - జూలై 1:(నవభూమి ప్రతినిధి)** గడ్డపోతారం మున్సిపల్ కార్పొరేషన్ వావిలాల గ్రామం పరిధిలో నరేంద్ర గౌడ్ గారి వ్యవసాయ క్షేత్రం వెలిసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ రవీందర్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, గడ్డమీది భరత్ కుమార్, విజయ్, గణేష్ నాయకులు పాల్గొన్నారు



# అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- మునగనూరులో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన







**అబ్దుల్లాపూర్ మెట్, జులై 1 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పునరుద్ఘాటించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు బ్యాంకు కాలనీ వద్ద ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం నిర్మించబోయే భవన నిర్మాణానికి ఆయన స్థానిక శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గతంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు విశ్రాంతం ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని త్వర తగతిన పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ మేరకు 6 నెలల్లోనే విశ్రాంత ఉద్యోగుల కోసం కార్యాలయం ఏర్పాటుకు రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శంకుస్థాపనతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, నాయకులు ధనరాజ్ గౌడ్, మంగమ్మ శివకుమార్, మాజీ కౌన్సిలర్ లు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణతో జీవ వైవిధ్యం పెంపు

- శేరిలింగంపల్లిలోని 64 చెరువులను అభివృద్ధి చేస్తాం
- చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 1:** మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాకుండా మంచి ఆరోగ్యం, ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ వద్ద గల నాయనమ్మ కుంట సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, ఐజియుఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకుల సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇరిగేషన్ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని, జీవ వైవిధ్యం పెరుగుతుందని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని తెలియచేశారు. చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్ట పటిష్ట పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని తెలియచేసారు. ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని, నియోజకవర్గంలోని అన్ని చెరువుల పరిరక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువుల చుట్టు పక్కల కాలనీవాసులు చెరువులను సామాజిక బాధ్యతతో సంరక్షించుకోవాలని, చెరువుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నళిని, ఏఈ పావని, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో తహశిల్దార్

**రంగారెడ్డి-నవభూమిబ్యూరో**

తెలంగాణలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అవినీతిపై ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా రంగారెడ్డి జిల్లాలో ఒక తహసీల్దార్, అటెండర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం రైతు నుంచి లంచం డిమాండ్ చేయడమే కాకుండా, ఆ మొత్తాన్ని స్వీకరిస్తుండగా వారిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలంలో ఒక రైతు తన కుటుంబ సభ్యుల పేరిట 22 గుంటల వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. అయితే, ఈ పనిని పూర్తి చేయడానికి తలకొండపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న బి. నాజ్ఞ, అదే కార్యాలయంలోని అటెండర్ యాదగిరి కలిసి బాధితుడి నుంచి రూ.10,000 లంచం డిమాండ్ చేశారు.

అధికారుల తీరుతో విసిగిపోయిన బాధితుడు, నేరుగా ఏసీబీ అధికారులను సంప్రదించి తన గోడు వెళ్లబోసుకున్నారు. అతని ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి ది . ముందుగా అనుకున్న ప్రకారం, మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుదారుడు రూ.10,000 ఇస్తుండగా అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, తహసీల్దార్ నాజ్ఞ, అటెండర్ యాదగిరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బీవీ పట్టాభిరామ్ మృతి తీరని లోటు

### వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా ఎనలేని సేవలు

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మెజిషియన్, బహుముఖ ప్రజ్ఞాశాలి బీవీ పట్టాభిరామ్ మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. డిప్రెషన్. ఒత్తిడిలోకి లోనైన ఎంతోమందిని తన వ్యక్తిత్వ వికాసంతో జీవితం పట్ల సానుకూల దృక్పథంతో ముందుక సాగేలా ఆయన కృషి చేశారని అన్నారు. వ్యక్తిత్వ వికాసంపై తెలుగు, ఇంగ్లీష్, కన్నడ, తమిళ భాషల్లో ఆయన రాసిన పుస్తకాలు ఎంతో ప్రచార్యం పొందాయని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వంతో తీర్చిదిద్దేంకు తెలుగు రాష్ట్రాల్లో వేలాదిగా వ్యక్తిత్వ వికాస తరగతులను, సెమినార్లను ఆయన నిర్వహించారని చెప్పారు. బీవీ పట్టాభిరామ్ మృతి విద్యావ్యవస్థకు తీరని లోటుగా ఉపముఖ్యమంత్రి అభివర్ణించారు. మెజిషియన్‌గాఆయన నిర్వహించిన కార్యక్రమాలు వినోదాన్ని పంచడంతో పాటుగా మూఢ నమ్మకాలను పారద్రోలేలా చేశాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చెప్పారు

## ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్ జూలై 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంల మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే బోనాల పండుగ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు..

## మాజీమంత్రి హరీష్‌రావు సన్మానం

**మేడ్చల్ -నవభూమి:** మల్లారెడ్డి యూనివర్సిటీకి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.



# ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- తుర్కయంజాల్‌లో రూ. 6.70 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం







**అబ్దుల్లాపూర్ మెట్, జులై 1 (నవభూమి ప్రతినిధి):** ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి మున్సిపాలిటీలను రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దన్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడా, ఇంజాపూర్, తొర్రూర్, మునుగనూర్ లలో సుమారు రూ. 6.70 కోట్లం రూపాయల వ్యయం తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పెండింగ్లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేసి నూతన పనులను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, మాజీ కౌన్సిలర్ లు హరిత ధనరాజ్ గౌడ్ ఆయిలయ్య, కమీషనర్ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీ' కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వినతి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



**మేడ్చల్ - జూలై 1:(నవభూమి ప్రతినిధి )** బీ' కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మాసాబ్ ట్యాంక్ లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి కి ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర.లు సంయుక్తంగా మాట్లాడుతూ కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల దందా జోరందుకుందన్నారు. ప్రైవేట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచిందని వివిధ బ్రాంచ్ ల సీఎస్సీ, ఐటీ, ఈఈఈ కోర్సుల సీటుకు సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల చొప్పున అమ్ముకుంటున్నాయని ఆరోపించారు. కన్వీనర్ కోటా కటాఫ్ కంటే అధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సీట్ల టెన్షన్ పట్టుకుందని, ఇదే అంశం ఇంజనీరింగ్ కాలేజీలకు కాసులు కురిపిస్తోందన్నారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను, నిబంధనలను ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని ,కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే పేరొందిన ప్రైవేట్ ఇంజినిరంగ్ కాలేజీలు నిబంధనలు గాలికొదిలి సీట్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాయని ఆరోపిస్తున్నామన్నారు. దీంతో కన్వీనర్ కోటా వర్తించని విద్యార్థుల తల్లి దండ్రులకు కన్సల్టెన్సీల ఫోన్లతాకిడి అధికమైందని. టాప్ టెన్ అంటూ కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని గాలం వేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏకంగా కాలేజీలకు తీసుకెళ్లి సీట్లు రిజర్వ్ చేయించడం బహిరంగ రహస్యంగా మారిందని ఆరోపిస్తున్నామన్నారు. కన్వీనర్ కోటా పూర్తయిన తర్వాత మేనేజ్మెంట్ కోటాను భర్తీ చేయాలి, కానీ కన్వీనర్ కోటా ప్రక్రియ కంటే ముందే.. మేనేజ్మెంట్ కోటా సీట్లు అమ్మకాలపై యాజమాన్యాలు దృష్టి సారించాయన్నారు. మేనేజ్మెంట్ల సీట్ల భర్తీలో 15శాతం సీట్లను ఎన్నారై/ఎన్నారై స్పాన్సర్డ్ కోటా లో కేటాయించాలని. మరో 15 శాతం సీట్ల భర్తీలో జేఈఈ మెయిన్ ర్యాంకర్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఎంసెట్ ర్యాంకర్లకు రెండో ప్రాధాన్యం ఇవ్వాలని, ఎవరూ లేకుంటే ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా సీట్లను కేటాయించాలన్నారు. కానీ ఇవేవీ అమలులేకుండా ఇష్టానుసారం ప్రవేశాలకు తెరలేపారన్నారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను పాటించని ఇంజనీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు పెట్టి, గుర్తింపు రద్దు చేయాలని, లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకుపిలుపుణిస్తామని వారు హెచ్చరించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే తనిఖీ అధికారులు

**వాంకిడి, నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా పాఠశాలల పర్యవేక్షణకు ఉపాధ్యాయులను తనిఖీ అధికారులుగా నియమించనుంది. ప్రస్తుతం ప్రతీ మండలంలో పాఠశాలల పర్యవేక్షణ కోసం కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎంఈవోలు అధికారులుగా ఉన్నారు. తాజాగా ఉపాధ్యాయులను కూడా తనిఖీ అధికారులుగా నియమించనున్నారు. కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీలో వారిని ఎంపిక చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అందుకోసం పదేళ్ల అనుభవం ఉన్న వారిని ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 4న నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

– పరిశీలన ఇలా... జిల్లాలో 526 ప్రాథమిక పాఠశాలలు, 99 ప్రాథమికోన్నత పాఠశాలలు, 60 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. తనిఖీ అధికారులుగా నియమితులైన ఉపాధ్యాయులు జిల్లా పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేస్తారు. మౌలిక వసతులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, క్రీడలు, డిజిటల్ విద్యాబోధన, విద్యార్థుల ఆరోగ్యం, మరుగుదొడ్లు, తాగునీరు, ప్రహరీలు, విద్యుత్ సౌకర్యం, క్రీడాస్థలాలు ఉన్నాయా ? లేవా? అని పరిశీలించాలి. పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ అందుతున్నాయా? అని తెలుసుకోవాలి. మధ్యాహ్న భోజన పథకం అమలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వంటివి పరిశీలించాలి.

# బ్లాక్ డైమాండ్ కాలనీలో పార్కులను రక్షించాలి

■ ఆకుల సతీష్ టీమ్



**కుత్బుల్లాపూర్ - జూలై 1:(నవభూమి ప్రతినిధి)** బ్లాక్ డైమండ్ కాలనీలో పార్కులను రక్షించాలి. ఆకుల సతీష్ డిమాండ్ చేశారు నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి నందు సర్వేనెంబర్ 58,59 లో బ్లాక్ డైమండ్ కాలనీ హెచ్ఎండిఏ అనుమతి ఉన్న లేఔట్ లో ఒక పార్కు మొత్తం ఆక్రమించుకొని ప్రైవేటు వ్యక్తులు వాడకం పార్కులు ప్రవేట్ హెచ్ఎండిఏ కన్స్ట్రక్షన్ బిల్డింగ్ రావడం పార్కును శుభ్రం చేసి ప్రజా వినియోగంలోకి తేవాలని కాలనీ చెందిన ఏమ్యూనిటీ స్థలం పిస్తా హౌస్ వారు పార్కింగ్ కోసం వాడకం పై చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకి పూర్తి ఆధారంతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబరు 58 59 బ్లాక్ డైమండ్ ఎంక్లేవ్ కాలనీ, బాచుపల్లి లో హెయండిఏ అనుమతితో 1996 వెంచర్ వేయడం జరిగింది. ఫైల్నెంబర్5582/%పీ2/ఎ%/1996. ఈ వెంచర్ నందు మూడు పార్కులు చూపించడం జరిగింది. ఈ మూడు పార్క్ లో విస్తీర్ణం 6795 %ంన ఎతీసం% చూపించడమే కాకుండా ఒక పార్క్ ప్లాట్ %అశీ% :14,15,22 పక్కనే మూడు వేల గజాల పైచిలుకు విస్తీర్ణం గల పార్క్ ఫెన్సింగ్ వాళ్ళు కలదు, ఈ పార్కులకు కనీసం వాల్ లేకపోవడం వల్ల పక్కనే అపార్ట్మెంట్ వారు కొంత









ఆక్రమించుకొని నిర్మాణం చేసుకున్నారు,
ముఖ్యంగా పిస్తా హౌస్ వెనకవైపు దాదాపు 2000 గజాల పై చిలుకు గల పార్క్ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని దర్జాగా చిన్నచిన్న నిర్మాణాలు చేసుకుని వాడకంపై ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వారిని నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది. అంతేకాకుండా కోట్లాది రూపాయల విలువ గల ఇంత పార్కు స్థలం అన్యాక్రాంతమైతే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. తక్షణమే ఈ పార్క్ స్థలంలో చిన్న చిన్న షెడ్ల నిర్మాణాన్ని కూల్చివేయడమే కాకుండా అందులో నివాసం ఉంటున్న వారిని తక్షణమే కాళీ చేయించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, మిగిలిన చిన్న పార్క్ 1522 గజాల పార్క్ స్థలాన్ని పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేసి రక్షించాలి మరియు ఎమినిటీస్ స్థలాన్ని పిస్తా హౌస్ వారు పార్కింగ్ వాడకంపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, ఆమల్లేశ్వరి, చందు, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం,మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దదే వెంకట్ పటేల్, బాలరాజు పటేల్,సాయి పటేల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.తెలంగాణలో మున్నూరుకాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,అన్నదాతలుగా,గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్,మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్‌గా పిలువబడుతున్న మున్నూరుకాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుద్దాం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం సమావేశం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** కోలుకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అబ్జర్వర్ అందె యాకన్నా, ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ దౌపాటి రవి, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ వాడపల్లి రవి, పాలకుర్తి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ కార్యకర్తలు ఒక సైనికులు లాగా పనిచేయాలని,మన ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ, పథకాలను, ప్రజలకు వివరించాలని ,ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం అని వాటిని స్వద్వినియెగం చేసుకోవాలని స్థానిక సంస్థల ఎన్నికలలో మన కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను, సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలుగా ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించే దిశగా ముందుకు పోవాలని గ్రామ కమిటీ మెంబర్లు, డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా గ్రామ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు సమన్వయంతో కలసి పనిచేయాలని, అన్నారు ఈ కార్యక్రమంలో కోలుకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని అన్ని రకాల పనుల్లో వేగం పెంచాలి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** ఈ స్థాయి అధికారి కూడా ఫీల్డ్ విజిట్ చేయాల్సిందే ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉంటా..ప్రతి రివ్యూకు పనుల పురోగతి చూపించా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ నిధుల విడుదల పై సానుకూలంగా ఉన్నారు హాస్పిటల్స్,రోడ్లు నిర్మాణం త్వరగా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలనే బాధ్యత మనపై ఉంచారు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తో నిత్యం సంప్రదింపులు జరుపుతూ మన రాష్ట్ర వాటా సి ఆర్ ఐ ఎఫ్ ఫండ్ వచ్చేలా కృషి చేశాను బిల్స్ క్లియర్ అవుతుంటే అదే స్థాయిలో పనులు కూడా వేగంగా జరగాలి అధికారులు క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేస్తూ అన్ని రకాల పనుల్లో ప్రోగ్రెస్ చూపించాలి శాఖలో ఎన్నడు లేని విధంగా ప్రమోషన్లు,పోస్టింగ్స్ ఇచ్చుకున్నాం..హుషారుగా పనిచేయండి హ్యామ్ రోడ్లు పది ప్యాకేజీలు మొదలు చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించండి బ్లాక్ స్పాట్స్,వర్టికల్ కర్వ్ ముందే ఐడెంటిఫై చేయాలి హ్యామ్ రోడ్ల డిపీఆర్, టెండర్ ప్రాసెస్ పై రెండు రోజుల్లో పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తాను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని అన్ని రకాల పనుల్లో వేగం పెంచాలనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్ అండ్ బి శాఖ ప్రధాన కార్యాలయంలో అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... పనుల్లో పురోగతి పెంచేందుకు ఖచ్చితంగా చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారి ఫీల్డ్ విజిట్ చేయాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. శాఖ పై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉంటానని, ప్రతి రివ్యూకు పనుల పురోగతి చూపించాలని చెప్పారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తో నిత్యం సంప్రదింపులు జరుపుతూ మన రాష్ట్ర వాటా 300 కోట్ల సి ఆర్ ఐ ఎఫ్ ఫండ్ వచ్చేలా కృషి చేశానని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. బిల్స్ క్లియర్ అవుతుంటే అదే స్థాయిలో పనులు కూడా వేగంగా జరగాలనీ,పనులు పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదే కాబట్టి క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేస్తూ అన్ని రకాల పనుల్లో ప్రోగ్రెస్ చూపించాలన్నారు.శాఖలో ఎన్నడు లేని విధంగా సీఎంతో మాట్లాడి ప్రమోషన్లు,పోస్టింగ్స్ ఇచ్చుకున్నామని, హుషారుగా పనిచేసి ఆర్ అండ్ బి కి మరింత పేరు తీసుకురావాలని సూచించారు. హ్యామ్ రోడ్లు పది ప్యాకేజీలు మొదలు చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇఎన్సి జయ భారతిని ఆదేశించారు. రోడ్ యాక్సిడెంట్స్ నిర్మూలించేందుకు బ్లాక్ స్పాట్స్,వర్టికల్ కర్వ్ ముందే ఐడెంటిఫై చేయాలనీ సూచించారు.

తెల్లాపూర్,అమీన్ పూర్,సంగారెడ్డి,మంచాల, చౌటుప్పల్ రోడ్లు, చిట్యాల,భువనగిరి, హలియ మల్లేపల్లి రోడ్ల పై మంత్రి చర్చించారు. ప్రతి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి ఆర్ అండ్ బి రోడ్ల కనెక్టివిటీ పెంచేందుకు భూ సేకరణ సమస్య కూడా లేకుండా ఇప్పటికే ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు.

హ్యామ్ రోడ్ల డిపీఆర్, టెండర్ ప్రాసెస్ పై రెండు రోజుల్లో పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తాననీ మంత్రి స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ నిధుల విడుదల పై సానుకూలంగా ఉన్నారనీ,హాస్పిటల్స్,రోడ్లు నిర్మాణం త్వరగా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలనే బాధ్యత మనపై ఉంచారనీ అధికారులకు గుర్తు చేశారు. పినిషింగ్ స్టేజ్ పెండింగ్ లో ఉన్న ఆర్వోబిలు,మెడికల్ కాలేజీలు, టిమ్స్ హాస్పిటల్స్, కలెక్టరేట్లు వెంటనే పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గురువారం నిర్వహించే సమీక్షలో అన్ని రకాల వివరాలతో సన్నద్ధంగా ఉండాలని,సి.ఈ ల పరిధిలోని ఎస్.ఈ లు,ఈ.ఈ లు మీటింగ్ లో పాల్గొనాలని చెప్పారు.

ఇటీవల ప్రమోషన్స్, పోస్టింగ్స్ పొందిన వారు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమీక్షలో ఇంచార్జి ఈఎన్సి టి.జయ భారతి,సి.ఈ లు మోహన్ నాయక్,లక్ష్మణ్,రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,ఎస్.ఈ లు,ఈ.ఈ లు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

## జై స్వరాజ్ పార్టీ 24న ధర్నా



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1 :** జై స్వరాజ్ పార్టీ జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు గౌరవ కాసాని శ్రీనివాస్ గౌడ్ జేఎస్టీయుసి రాష్ట్ర అధ్యక్షులు గోల్కొండ రత్నం ఆదేశాలతో భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల మహాధర్నా ఇంద్ర పార్క్ లో ఈనెల 24 తారీకు ఉన్నందున ప్రతి ఒక్క కార్మికుని కార్మికులను కలుసుకుంటూ కరపత్రాలు ఇవ్వడం జరిగినది భాగస్వామ్య సంఘాలతో కూడా మాట్లాడడం జరుగుతున్నది కాబట్టి ప్రతి ఒక్క కార్మికుడు కార్మికురాలు తమ సమస్యలు ప్రభుత్వానికి తెలిసే విధంగా జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనెల 24 తారీఖున ప్రతి ఒక్క కార్మికులు హాజరు కావలసిందిగా కోరుకుంటూ వారిని కలవడం జరిగింది ప్రతి ఒక్క కార్మిక సంఘాలను కూడా కలవడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు జే ఎస్ టి యుజే ఎస్ టి యు సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణమోహన్ ఫోర్త్ డివిజన్ ఉపాధ్యక్షులు బడికే దాసు ఫోర్త్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తపెట్లజయరాజ్ గూడెపు రాజు తదితరులు పాల్గొన్నారు

## కేపీహెచ్బీ భాగ్యనగర్ కాలనీలో శ్రీకృష్ణ ఈఎన్‌టి,ఐకేర్ క్లినిక్ విస్తరణ

### డాక్టర్ మద్దయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, జూలై 1 (నవభూమి ప్రతినిధి):** భాగ్యనగర్ కాలనీలోని శ్రీ కృష్ణ ఈ ఎన్ టి, ఐ కేర్ క్లినిక్ విస్తరణ కార్యక్రమం సందర్భంగా మంగళవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. డాక్టర్ మద్దయ్య ఆహ్వానంపై ఈ కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు డాక్టర్ మద్దయ్యను మర్యాదపూర్వకంగా కలిసి, క్లినిక్ విస్తరణకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు డాక్టర్ మద్దయ్య చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. క్లినిక్ విస్తరణతో స్థానికులకు అందుబాటులోనే ఉన్న సాంకేతిక ఆధారిత వైద్య సౌకర్యాలు మరింత మెరుగవుతాయని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామ్ చందర్ రావు బాధ్యత స్వీకరణ కుత్బుల్లాపూర్‌లో కార్యకర్తల సమావేశం

**కుత్బుల్లాపూర్-నవభూమి:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్సీ రామ్ చందర్ రావు ఎన్నికైన సందర్భంగా జరిగినటు వంటి సభలో బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవడమే బిజెపి లక్ష్యం

- నూతన అధ్యక్షుడు ఎన్ రామచంద్రారావు
- పార్టీ నేతలు , అభిమానుల ఘన సన్మానం




**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవడమే భారతీయ జనతా పార్టీ ఏకైక లక్ష్యం అని రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీ వరకు... అనేక దశల్లో కార్యకర్తల త్యాగాలు, నిరంతర శ్రమ ఫలితంగా బిజెపి దేశంలో అతిపెద్ద, బలమైన పార్టీగా ఎదిగింది. క్రమశిక్షణ, నిబద్ధతతో ఈ స్థాయికి వచ్చామన్నారు. బిజెపి తెలంగాణలో 8 మంది లోకసభ సభ్యులు, 8 మంది ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్న స్థాయికి ఎదగడం చూస్తుంటే రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారాన్ని హస్తగతం చేసుకొని బిజెపి జెండా ఎగురవేస్తామనడంలో ఎలాంటి సందేహం లేదని రామచంద్రా రావు స్పష్టం చేశారు. అప్పట్లో బిజెపి అంటే చాలామందికి తెలియని పరిస్థితి. నేను యువమోర్చా కార్యకర్తగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాలో సభ్యత్వ నమోదు కోసం సైకిల్ పై డబుల్స్ జర్నీ చేసి పార్టీ కోసం కష్టపడిన రోజులను గుర్తు చేశారు. ఈరోజు బిజెపి ఈ స్థాయికి వచ్చిందంటే, దానికి కార్యకర్తల త్యాగాలు, నాయకుల కృషి, శ్రమ ఎంతో ఉందని అన్నారు. డీఎస్పీ రెడ్డి , చలపతి రావు , వి. రామారావు , బండారు దత్తాత్రేయ , విద్యాసాగర్ రావు , డాక్టర్ కె. లక్ష్మణ్ , కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. బిజెపి పార్టీ ఎదుగుదలలో ఇంతమంది రాష్ట్ర అధ్యక్షుల కృషి, శ్రమ ఎంతో ఉందన్నారు.







గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. అమిత్ షా, జేపీ నడ్డా, బీ ఎల్ సంతోష్ గార్ల ఆశీర్వాదం కూడా మనకు లభిస్తోందని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు ఎన్ రామచంద్రా రావు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సన్మానించారు.

# హాస్టల్స్ విజిట్ క్యాలెండర్ రూపొందించండి

- అద్దె భవనాల్లో వసతులపై సమీక్షించండి
- సంక్షేమ విద్యార్థుల హెల్త్ రికార్డ్ రూపొందించండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటన, సమీక్షపై పకడ్బందీ క్యాలెండర్ రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజాభవన్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ అధికారి, ఏ రోజు పర్యటించారు.. వారు పరిశీలించిన అంశాలపై ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ పర్యటన కార్యక్రమం నిరంతరం సాగాలని, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను సైతం పర్యటనకు ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పెంచిన 40 శాతం డైట్, 200% కాస్మోటిక్ ఛార్జీలను పెంచి, డాక్టర్ల సూచన మేరకు పకడ్బందీ మెనూ ఖరారు చేసాం. ఈమెనూ అన్ని సంక్షేమ హాస్టల్లో, గురుకులాల్లో ప్రముఖంగా కనిపించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. వసతి గృహాల అదే భవనాల్లో వసతులు ఎలా ఉన్నాయి, భవనాలు, యజమానుల వివరాల తో ఒక నివేదిక రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు.

అన్ని వసతి గృహాల్లో దోమతెరలు ఏర్పాటు చేయాలి, రన్నింగ్ వాటర్ సప్లై లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో ఉన్న విద్యార్థులందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డు లు రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారులను సమన్వయం చేసుకొని హెల్త్ కార్డు లు రూపొందించే కార్యక్రమం వేయంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం ఏర్పడితే ఆన్లైన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయని వారి సేవలను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలన్నిటి పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలు తీర్చుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అమలు తీరు, సొసైటీల వారిగా సెంటర్ ఆఫ్ ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా , ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని, సాంఘిక సంక్షేమ శాఖ డిడి క్షితిజ, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీ, బీసీ గురుకుల సెక్రెటరీ సైదులు, ఎస్టి గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ఉప్పల్ -నవభూమి ప్రతినిధి-** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ సిఐటియు కార్యాలయము యందు సీఐటియు,ఏఐటీయూసీ,ఐ ఎన్ టి యు సి,బీఆర్ టి యు సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కావున జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జే,వెంకన్న, జంగయ్య,లాలు కృష్ణ, గంగారాం ఊర్మిళ, ఆంజనేయులు,వెంకటేష్, స్వామి,మురళీమోహన్, ఏఐటియుసి,ఎన్ఆర్బీ జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి,బిఆర్ టి యు ఉప్పల్ సర్కిల్ ఇంచార్జి తిప్పని




సంపత్ కుమార్, నాయకులు సుభాష్,ఐఎన్ టియూసి నాయకులు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ. కోటి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన

- సిగాచి పరిశ్రమను మంత్రులతో కలిసి సందర్శించిన సీఎం
- పరిశ్రమలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష
- ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం























**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** పెను విషాదం సంబవించి పదుల సంఖ్యలో వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో మంగళవారం ఇస్నాపూర్ మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు.

భారీ అగ్ని ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా పరిశ్రమ ఆవరణలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాద నికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమ లలో జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిరంతరం అధికారుల బృందం పరిశ్రమలను తనిఖీ చేయాలని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యంతో కలిసి కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో మృతి కుటుంబీకులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం కలిసి కోటి రూపాయలు , తీవ్రంగా గాయపడిన కార్మికులకు రూ. 10 లక్షల రూపాయలు, స్వల్పంగా గాయపడిన కార్మికుల కు రూ. 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు.

తక్షణ సహాయంగా మృతుల కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయలు , క్షతగాత్రులకు 50 వేల రూపాయలు అందజేయాలని స్థానిక కలెక్టర్ కు ఆదేశించినట్లు తెలిపారు.ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆసుపత్రులకు తరలించాలని వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా చేర్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రమాదంలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్కు ఆదేశించారు. అనంతరం ప్రమాదంలో గాయపడి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, టిఎస్ఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కలెక్టర్ పి.ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్,పఠాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్,మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్, ఐఎన్టీయుసి నాయకుడు నరసింహారెడ్డి, రాష్ట్రస్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# చివరి విద్యార్థికి పుస్తకాలు, యూనిఫారం, షూస్ అందాలి



- పుస్తకాల పంపిణీలో వేగం పెంచాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూ లై 1:** తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాసంస్థల్లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి పుస్తకాలు, యూనిఫారం, షూస్ వంటి అన్నింటిని అందించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ సొసైటీల అధికారులతో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.చివరి విద్యార్థికి కూడా మౌలిక అవసరాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. పంపిణీ విషయంలో అధికారులఉ వేగం పెంచాలని అన్నారు. ప్రతి విద్యార్థికి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం, షూస్ అందించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకుందని.. అందుకు అనుగుణంగా అధికారులంతా పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఒక్కో ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శుల పరిధిలో ఎన్ని పాఠశాలలు, గురుకులాలు ఉన్నాయి.. వాటిలో ఎన్నింటికి యూనిఫారం, పుస్తకాలు, షూస్ అందించారో స్పష్టంగా అన్ని వివరాలతో లిఖిత పూర్వకంగా రేపటిలోగా అందించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి, ఇతర కార్యదర్శులు పాలగొన్నారు.

## డాక్టర్ యోబుకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు



**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి) :** డాక్టర్స్ డే సందర్భంగా కూకట్‌పల్లి రాందేవ్ రావు హాస్పిటల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ యోబు కు ఘన సత్కారం చేశారు. ఈ వేడుకలో తెలంగాణ బీసీ నాయకులు, జర్నలిస్టులు తెల్ల హరికృష్ణ, పీఎల్ ప్రసాద్, ఈ. నరేంద్ర పాల్గొని డాక్టర్ యోబు ను మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి, పూల మొక్కను అందజేస్తూ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తికి ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, కల్పన పాల్గొన్నారు. వైద్యుల సేవలకు గౌరవం తెలపడానికి ప్రతి సంవత్సరం జూలై 1న డాక్టర్స్ డే జరుపుకోవడం సంప్రదాయంగా మారిందని వారు గుర్తుచేశారు.

## తుల్జా భవాని అమ్మవారి బోనాల జాతరలో పాల్గొన్న బిఆర్ ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ - జూలై 1:(నవ భూమి ప్రతినిధి)** నియోజకవర్గ సూరారం డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ బంజారా బస్తీలోని తుల్జా భవాని అమ్మవారి బోనాల జాతరకు దివంగత నాయకులు రాంసింగ్ తనయుడు దశరథ్ ఆహ్వానానికి ముఖ్య అతిథిగా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మైనార్టీ సీనియర్ నాయకులు ఫిరోజ్ పాల్గొని పూజ కార్యక్రమలు నిర్వహించరు. ఈ కార్యక్రమనికి తాటి రవి కుమార్ , శంకర్ నాయక్, అనిల్ నాయక్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం: నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ సిహెచ్. శ్రీనివాసా రావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న ఊసేమఢలకకుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/-రెండు లక్షల యాభై వెల రూపాయలు సిఎం ఆర్ ఎఫ్ ఎల్ఓసీ పత్రాలను శ్రీనివాసా రావు కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, దూసకంటి పద్మ రావు, గోపాల్ యాదవ్, సంజీవ రెడ్డి, అంజాద్, నర్సింగ్ రావు, ఎండీ . షకీల్ ఉద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

- ముఖ్య అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి
- స్వచ్ఛందంగా రక్తదానం చేసిన కళాశాల విద్యార్థులు సిబ్బంది





**కూకట్‌పల్లి, జూలై 2( నవభూమి ప్రతినిధి) :** జాతీయ 77వ చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్‌లోని మాస్టర్ మైండ్స్ కళాశాల ఆవరణలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి మాట్లాడుతూ...సీఏ విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించేందుకు మాస్టర్ మైండ్స్ కళాశాల చేపట్టిన ఈ చర్య అభినందనీయం అని పేర్కొన్నారు. కళాశాల జోనల్ అడ్మిన్ ప్రిన్సిపాల్ ఎస్.ఎం.వలి మాట్లాడుతూ...

విద్యార్థులకు విద్యతో పాటు సమాజపట్ల బాధ్యతను అలవర్చే కార్యక్రమాలపై మాస్టర్ మైండ్స్ ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా యువతలో సేవాభావం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అశోక్, రెడ్ క్రాస్ కన్వీనర్లు ఆయుబ్ ఖాన్, రమేష్, శ్రీనివాసరావు, జితేందర్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చివరి విద్యార్థికి పుస్తకాలు, యూనిఫారం, షూస్ అందాలి

- పుస్తకాల పంపిణీలో వేగం పెంచాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాసంస్థల్లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి పుస్తకాలు, యూనిఫారం, షూస్ వంటి అన్నింటిని అందించాలని ఉప ముఖమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ సొసైటీల అధికారులతో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చివరి విద్యార్థికి కూడా మౌలిక అవసరాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. పంపిణీ విషయంలో అధికారలుఉ వేగం పెంచాలని అన్నారు.

పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం, షూస్ అందించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకుందని.. అందుకు అనుగుణంగా అధికారులంతా పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఒక్కో ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శుల పరిధిలో ఎన్ని పాఠశాలలు, గురుకులాలు ఉన్నాయి.. వాటిలో ఎన్నింటికి యూనిఫారం, పుస్తకాలు, షూస్ అందించారో స్పష్టంగా అన్ని వివరాలతో లిఖిత పూర్వకంగా రేపటిలోగా అందించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి, ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు.

# శామీర్‌పేట పెద్ద చెరువులో.. అస్తికలు కలిపితే వెయ్యి రూపాయల జరిమానా

- కట్ట మైసమ్మ ఆలయ కమిటీ హెచ్చరిక






**శామీర్‌పేట, జులై 01 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట కట్ట మైసమ్మ పెద్ద చెరువులో అస్తికలు కలిపినా, ఏవైనా ఇతర వస్తువులు వేసినా వెయ్యి రూపాయల జరిమానా విధించబడుతుందని కట్ట మైసమ్మ ఆలయ కమిటీ హెచ్చరించింది. మంగళవారం శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ మేరకు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. పవిత్రమైన శామీర్‌పేట పెద్ద చెరువులో అస్తికలు కలపడం, వ్యర్థాలు పడేయడం మంచిది కాదని, యముకలతో చెత్తతో చెరువు నీటిని అపవిత్రం చేయొద్దని కోరారు. వీలైతే ఎక్కడైనా పారే నీటిలో వేయాలని సూచించారు. అదేవిధంగా శామీర్‌పేట పెద్ద చెరువు ఎంతో లోతైనదని, ప్రమాదకరమైన ఈ చెరువులో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని శామీర్‌పేట పోలీసులు, కట్ట మైసమ్మ కమిటీ ఆధ్వర్యంలో మరొక సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. చెరువు ఒడ్డుకు వెళ్లడం శ్రేయస్కరం కాదని, చెరువు ప్రాంతంలో వాహనాలు నడపడం, నిలపడం నిషేధించబడిందని పేర్కొన్నారు. పై నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మేకల మహేందర్ యాదవ్, కమిటీ సభ్యులు రామచందర్ గౌడ్, వెంకటేష్ చారి, నీరుడు మధు, మాదాసు శ్రీకాంత్ నేత, సిబ్బంది పాల్గొన్నారు

## మచ్చ బొల్లారం డివిజన్ శక్తి గణేష్ కాలనీ సమస్యలు పరిష్కరించడానికి కృషి

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్






**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూలై 1:** మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శక్తి గణేష్ నగర్ లో అధికారులతో కలిసి పర్యటించారు కాలనీలో గల సింహం వారాహి అమ్మవారిని నవరాత్రులలో భాగంగా దర్శించుకుని కుంకుమార్చనలు పాల్గొన్నారు అమ్మవారి పరిసర ప్రాంతాల లో పారిశుద్ధ్య నిర్వహణ , అంతర్గత రోడ్లను వేయాలని అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఏఈ రవళి ఎస్ ఎస్ ప్రభాకర్ ,ఎలక్ట్రికల్ ఏఈ ప్రవంతి ,జల మండల అధికారి రమేష్ స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ ,శ్రీశైలం యాదవ్, నవీన్ ,కొండయ్య ,వెంకటేష్, కాలనీ వారు సంతోష్ రెడ్డి శ్రీధర్ రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ పథకం వరం: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూలై 1:(నవభూమి ప్రతినిధి)** ఆర్థికంగా వెనుకబడ్డ వారు, ముఖ్యంగా పేదలు దిగువ మధ్య తరగతి వర్గానికి చెందిన వారు అత్యవసర వైద్య పరిస్థితుల్లో అప్పులుచేసిచికిత్సచేయించుకోవాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, అలాంటి బాధితులకు ప్రభుత్వం తరఫున సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక చేయూత ఎంతో అండగా వుంటుందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు.ఈ రోజు చింతల్లోనితననివాసకార్యాలయంలో, సీ.ఎం.ఆర్.ఎఫ్ కింద మంజూరైన రూ.4 లక్షల విలువగల ఎల్.ఓ.సి లేటర్లను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.లబ్ధిదారుల వివరాలు:. తాళ్లపల్లి అక్షయనివాసం: 125 గాజులరామారం డివిజన్మంజూరైన మొత్తం: రూ.2 లక్షలు. సుజిత్ కుమార్ ఝునివాసం: సుభాష్ నగర్, 130 డివిజన్మంజూరైన మొత్తం: రూ.2 లక్షలు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పాక్స్ చైర్మన్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, ప్రభాకర్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు





## తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మనిస్తారు

- రాందేవ్ రావ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ కమలాకర్
- డాక్టర్స్ డే సందర్భంగా రాందేవ్ రావ్ ఆసుపత్రిలో వైద్యులకు ఘన సన్మానం
- సేవా రంగానికి ముందు వరుసలో రాందేవ్ రావ్ ఆసుపత్రి
- సేవలందిస్తున్న డాక్టర్లకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుంది

**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి):** తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మనిస్తారు అని రాందేవ్ రావ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ కమలాకర్ పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం రాందేవ్ రావ్ హాస్పిటల్ ప్రాంగణంలో వైద్యుల సేవలను ఘనంగా స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు ఎంత మంది జీవితాలను కాపాడుతున్నా.. వారికి ఒత్తిడిని తీర్చే వెన్నంటి నిలిచే వ్యక్తులు ఎవరున్నారు..? అనే నినాదంతో ఈ ఏడాది డాక్టర్స్ డే జరుపుకున్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 115 మంది డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. కమలాకర్ మాట్లాడుతూ...వైద్యం ఒక వృత్తిగా కాకుండా ప్రాణాలను కాపాడే శక్తిగా మారిందన్నారు. తమ ప్రాణాలకే ముప్పు ఉన్నా రోగుల కోసం నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్లకు సమాజం ఎప్పటికీ ఋణపడి ఉంటుందన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, సమాజం ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యంగా మారుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రేఖి థెరపిస్టు గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ హాజరై వైద్యులకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రముఖ స్త్రీ రోగ నిపుణురాలు చేయదేవి గారితో పాటు పలువురు వైద్యులను సత్కరించారు. సేవా రంగానికి ముందువరుసలో రాందేవ్రావు ఆసుపత్రి ఉంటూ, సమాజానికి మరింత చేరువవుతూ వైద్య సేవల విస్తరణకు రాందేవరావ్ ఆసుపత్రి తగిన చర్యలు తీసుకుంటోందని కమలాకర్ వెల్లడించారు. భవిష్యత్తులో ప్రజల ఆరోగ్య భద్రత కోసం పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి తరఫున అధ్యక్షురాలు లయన్ సుష్మ, సుజాత సూర్యారాజు, అలాగే ఆదరణ ఫౌండేషన్ తరఫున ఆరిగెల రఘునాథ్ బాబు, జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్ర పాల్గొన్నారు. వారంతా వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.









## అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి









**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూలై 1:** మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ సాయి కాలనీ జనప్రియ ఆర్ యు బి దగ్గర గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి కళ్యాణం లో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా అమ్మవారి కల్యాణంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో నిర్వాహకులు పవన్, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ , ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు వెంకటేష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, యాదగిరి గౌడ్, సురేష్, సతీష్, జావేద్ హనుమాన్ చారి, శరణ గిరి,,మహేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు

అల్వాల్ డివిజన్‌లో అల్వాల్ వాటర్ ట్యాంక్ వద్ద గల శ్రీ దేవి దర్శనం రేణుక ఎల్లమ్మ దేవాలయం లో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి కళ్యాణం లో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డివై సుదర్శన్, బి ఆర్ ఎస్ నాయకులు లడ్డు నరేందర్ రెడ్డి జేఏసీ సురేందర్ రెడ్డి స్వర్ణగిరి ప్రశాంత్ , రెహమాత్, యాదగిరి గౌడ్ , రాజేందర్ ప్రశాంత్ సురేష్,స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ సాగిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలి: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూలై 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని 125వ డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్-2 అధ్యక్షుడు శ్రీ పీరా రెడ్డి, 130వ డివిజన్ సుభాష్ నగర్ మాజీ వార్డు సభ్యులు ఆడప శేషు సూరారం కాలనీకి చెందిన నారాయణ గా తమ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు, బిఆర్ఎస్ పార్టీ విప్ కె.పి.వివేకానంద్ ని వారి నివాస కార్యాలయంలో కలిసి ఆశీర్వచనలు పొందారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవను ధ్యేయంగా పెట్టుకుని భగవంతుని ఆశీర్వాదంతో ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి , సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ , సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, తారా సింగ్, శివ నాయక్, గౌస్, రంగా, సింగర్ శీను తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సీపీఐ నాయకులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** సీఎంను కలిసిన ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, తదితరులు ప్రజా సమస్యలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చ గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ, ఆర్టీసీతో పాటు పలు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన నేతలు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేసిన సీఎం.

# డాక్టర్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ నుండి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** డాక్టర్ జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో కొనసాగుతున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కామెంట్స్ గోదావరి-బనకచర్ల లింక్ ప్రతిపాదనలు మొదలు పెట్టిందే బి.ఆర్.ఎస్ పాలనలో నాటి తెలంగాణా-ఆంధ్ర రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరస్పరం చర్చలు జరిపారు బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలోనే ఈ మోసానికి పునాది పడింది 2016 అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఇద్దరు ముఖ్యమంత్రులు పాల్గొన్నారు 2018 మార్చి,జూన్,సెప్టెంబర్ లలో ఈ ప్రాజెక్టు కు అనుకూలంగా జి.ఓ లు ఇచ్చినా నాటి ముఖ్యమంత్రి నోరు మెదప లేదు జీ. ఓ.యం.ఎస్ 98 పేరుతో నిధులు మంజూరు చేసినా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డు చెప్పలేదు గోదావరి జలాలు కృష్ణా,పెన్నా నదికి మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో చర్చలు జరిపిందే కేసీఆర్ రెండు రాష్ట్రాల నడుమ అధికారులు-నిపుణులతో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసిందే నాటి బి.ఆర్.ఎస్ పాలకులు అన్నీ ఒప్పందాలు కుదుర్చుకున్న బి.ఆర్.ఎస్ నేతలు ఇప్పుడు ప్రభుత్వాన్ని బాధనం చేయడం హాస్యాస్పదంగా ఉంది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే సమర్థవంతంగా ఎదుర్కొన్నాము గోదావరి జలాశయాలలో తెలంగాణా నీటి వాటా కాపాడుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను గట్టిగా ప్రతిఘటించి నాము తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను స్వయంగా కేంద్రానికి వివరించి నందునే ఈ ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించారు ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విజయమే.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్





**ఉప్పల్ -నవభూమి:** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు, ప్రధమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి,బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్,ప్లేట్లు, అందజేశారు.అలాగే క్రీడా సామాగ్రి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు,ప్రధమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి,బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగాపై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి




**మేడ్చల్,- జూలై 1:(నవభూమి ప్రతినిధి)** ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంత చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అశోక్, చంద్రశేఖర్లు కోరారు.సిఐటియు మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 9న జరిగే పోస్టర్ దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలంటూ పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ చెంద్రశేఖర్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని ఆరోపించారు. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కొడ్లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళనా, పోరాటాలతో లేబర్ కొడ్లు అమలు 5 సంవత్సరాలు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించింది అని అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా అమలు చేస్తున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు 2025 జులై 09న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం జులై 09న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ఎం పి నరేష్, దేవేందర్, సుధాకర్, బాణ్య, లక్ష్మణ్, పరశురామ్, నర్సింహా, కృష్ణ, వెంకటేష్, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమి కాదు.. రైతుల భూమి రైతుల ఆవేదన



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** అధికారులు ఇట్టి భూమిని రైతులది అనే విషయం గుర్తించండి, పట్టా పాస్ బుక్కులు ఇప్పటికైనా ప్రభుత్వం చర్య తీసుకోవాలి రైతులకు అందజేయండి రైతుల ఆందోళన శంషాబాద్ మండలంలోని బహదూర్ గూడ గ్రామంలో సర్వేనెంబర్ 28 68 650 ఎకరాల గల భూమి కొన్ని సంవత్సరాల నుంచి రైతులది కానీ ఇప్పుడు అధికారులు మాత్రం ప్రభుత్వ భూమిని హెచ్చరిస్తున్నారు. 2004 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ భూమి రైతులకు పట్టా చేస్తామని చెప్పి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రైతుల ఒక బాధ ఏ ప్రభుత్వం తీర్చలేని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు కానీ ఇప్పటివరకు గ్రామంలో ఉన్న ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదు 62 సర్వే నెంబర్ గల భూమి ఎంత భూమి ఉంటదో అంత రైతులకు పట్టాలు అందజేసి మిగతాది మీరే తీసుకోవాలని రైతులు అన్నారు. మీడియాలో కథనాలు ప్రభుత్వ భూమిని రావడంతో స్పందించి ఎమ్మార్వో ఈ భూమి ప్రభుత్వ భూమిని చెప్పడంతో మేము ఆవేదనకు గురయ్యాము కనుక తిరిగి ఎమ్మార్వో ఈ భూమి రైతుల భూమి కాబట్టి త్వరలో రైతులకు న్యాయపరంగా పాస్బుక్ పట్టాలు అందజేయాలని రైతులు కోరారు, ఈ కార్యక్రమంలో బహుదూర్ గూడ రైతు కుమ్మరి నరసింహ మాజీ సర్పంచ్ వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# మృతుల సంఖ్య 36

## సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనాస్థలి వద్ద మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** ఇప్పటివరకు ఇన్ని ప్రాణాలను బలిగొన్న దుర్ఘటన రాష్ట్రంలో జరగలేదు ఇప్పటి వరకు 36 మంది చనిపోయారు. 143 మంది ఉన్నారు 58 మందిని అధికారులు గుర్తించారు.. మిగిలిన వారిని గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి చనిపోయిన కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించా తీవ్రంగా గాయపడిన వారికి రూ. 10 లక్షలు, పాక్షికంగా గాయపడినవారికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆదేశించా గాయపడినవారికి మెరుగైన చికిత్సఅందించాలని ఆదేశించాం ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటాం భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఒక స్పష్టమైన విధానంతో ముందుకెళ్తాం ఇలాంటి ఘటనలు జరగకుండా కంపెనీల్లో పీరియాడికల్ ఇన్స్పెక్షన్ చేయాలని అధికారులను ఆదేశించాం బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం

# ఎంపీ వద్దిరాజుకు అభినందనలు, సత్కారం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** గోదావరి జలాలను అక్రమంగా తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను వమ్ము చేయడంలో తన వంతు పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితర ప్రముఖులు అభినందించారు. ప్రతిపాదిత "పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్"పై తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనను ఎంపీ రవిచంద్ర తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పక్షాన బలమైన వాదన వినిపించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ కు అనుమతులు ఇవ్వలేమంటూ కేంద్ర అటవీ,పర్యావరణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎక్స్ పర్ట్ అప్రయిజల్ కమిటీ (ఈఏసీ) సోమవారం తేల్చిచెప్పడం పట్ల పురుషోత్తమ రావు, రాంమూర్తిలు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మున్నూరుకాపు ప్రముఖులు ఉప్పు సత్యనారాయణ పటేల్,అరుణా పటేల్, సురేందర్ పటేల్ తదితరులతో పాటు ఎంపీ వద్దిరాజును మంగళవారం ఉదయం కలిసి మొక్క అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# పాశమైలారం దుర్ఘటనలో గాయపడి ధృవ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి కుటుంబ సభ్యులు చెబుతున్న వివరాలను స్వయంగా నమోదు చేసుకుంటున్న మంత్రి దామోదర అందరి ఫోన్ నంబర్లు తీసుకున్న మంత్రి ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చిన మంత్రి తన కాంటాక్ట్ నంబర్‌ను బాధిత కుటుంబ సభ్యులకు రాసిచ్చిన మంత్రి దామోదర ఏ ఇబ్బంది ఉన్నా తనకు కాల్ చేయాలని సూచించిన మంత్రి ట్రీట్‌మెంట్ పూర్తయ్యే వరకూ బాధిత కుటుంబ సభ్యులకు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి మంత్రితో పాటు సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ

# దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ అంగన్‌వాడీలు

- పౌష్టికాహారం.. బోధనలో అగ్రగామిలా ఉండేలా కార్యాచరణ
- తల్లిదండ్రులకు భరోసా కల్పించేలా ఉద్యోగుల వేతనాల నుంచి వాటా
- రవాణా, దేవాదాయ, ఐటీ సహా వివిధ శాఖల్లో ట్రాన్స్‌జెండర్ల సేవలు
- దివ్యాంగులకు మరింత అండగా ప్రభుత్వం...
- సంక్షేమ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని.. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆయిదేళ్ల వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించి నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలని సీఎం సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీలకు నూతన భవనాలు నిర్మించే విషయంలో అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, పిల్లల అవసరాలకు తగినట్లు కంటైనర్లతో డిజైన్ చేయించే అంశాన్ని అధ్యయనం చేయించాలని సీఎం పేర్కొన్నారు. సోలార్ ప్లేట్లు, బ్యాటరీ బ్యాకప్‌తో కంటైనర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తక్కువ వ్యయం, ఎక్కువ సౌకర్యం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న కంటైనర్ కేంద్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రతి పిల్లవానికి పౌష్టికాహారం అందించాలని.. ఇందుకు ఎన్జీవోల సేవలు వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బాలామృతం ప్లస్‌ను పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. కర్ణాటకలో జొన్న రొట్టెలను వినియోగిస్తున్నారని, పౌష్టికాహార నిపుణులతో చర్చించి వాటిని మహిళా సంఘాలతో పిల్లలకు అందించే అంశంపైనా దృష్టిసారించాలని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం అందజేత, అంగన్‌వాడీల పర్యవేక్షణ, నిర్వహణపై వంద రోజుల కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం విషయంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు కలిసి పని చేయాలని సీఎం అన్నారు. అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తున్నారని, అదే సమయంలో ఏటీసీల్లోనూ వాళ్లకు ప్రవేశాలు కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మన పిల్లలను సింగపూర్‌లోని నైపుణ్య శిక్షణ కేంద్రాలకు పంపే ఒప్పందం చేసుకున్నామని, అక్కడకు పంపే వారిలో అనాథ పిల్లలకు చోటు కల్పించాలని సీఎం ఆదేశించారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని మురికివాడలు, వలస కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని పిల్లల కోసం మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశిత సమయంలో అక్కడి పిల్లలకు ఆయా వాహనాల ద్వారా పౌష్టికాహారం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. విశ్రాంత ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఆయా పిల్లలకు బోధన చేసేందుకు ఆసక్తి చూపితే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. తెలంగాణ ఫుడ్స్, విజయా డెయిరీ ఉత్పత్తులను అంగన్‌వాడీలకు అందేలా చూడాలని సీఎం అన్నారు..

**వృద్ధులకు భరోసా....**

ఉద్యోగాలు చేస్తున్న పలువురు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, అటువంటి వృద్ధులకు ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా వారి తల్లిదండ్రులకు ఖాతాలకు 10-15 శాతం జమ అయ్యే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అస్సాంలో ఇప్పటికే అటువంటి పథకం అమలవుతోందని.. ఇతర రాష్ట్రాల్లో ఇంకా అటువంటివి ఏవైనా ఉంటే పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో అవకాశం కల్పించామని....వారి సేవలను రవాణా, దేవాదాయ శాఖ, వైద్యారోగ్య శాఖలతో పాటు ఐటీ, ఇతర కంపెనీల సేవల్లో వినియోగించుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు..

**తెలంగాణ రైజింగ్‌లో..**

తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్‌లో చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విధానాలు రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దివ్యాంగుల మధ్య వివాహాలు, వివిధ పథకాల్లో దివ్యాంగులకు ప్రోత్సాహకాలు కల్పించే విషయంపై అధ్యయనం చేసి వచ్చే క్యాబినెట్ సమావేశం నాటికి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు.. సమీక్షలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనారిటీ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి చిత్రా రామచంద్రన్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సృజన, తెలంగాణ ఫుడ్స్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ కులాల అభివృద్ధి, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** మీర్పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్, మంగాపురం, తిరుమలనగర్, వెంకటేశ్వర నగర్ కాలనీలలో ఒక కోటి పదిహేను లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ, నిత్యం మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్



చారి,కాలనీల పెద్దలు దుర్గారెడ్డి, నారాయణ రెడ్డి, ప్రభు, శేషరాజు,సుదర్శన్,అశోక్ రెడ్డి, వేణుగోపాల్ ,శ్రీనివాస్ గౌడ్,కొండయ్య,మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు,దాస్, జైపాల్ నాయుడు, ముత్యం వెంకన్న ,దేవరకొండ ప్రసాద్, శ్రీను,శ్రీపతి, వీరభద్రరావు, దాస్, చక్రవర్తి, బేతి పాండు, రాఘవులు, సురేష్ బీఆర్ఎస్, వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్ ముదిరాజ్, నవీన్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, రామకృష్ణ, పూస రమేష్, కుమార్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, అమర్నాథ్‌రెడ్డి, దండెం సరేందర్, నిసార్ అహ్మద్ గోరి, కాలనీ నాయకులు పాల్గొన్నారు

# లూలూ మాల్‌కు వెళ్లి యువతి అదృశ్యం

### శివ అనే వ్యక్తిపై కుటుంబ సభ్యుల అనుమానం

### కేపీహెచ్‌పి పోలీసులకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు



**కూకట్‌పల్లి, జూలై 1 (నవభూమి ప్రతినిధి):** లూలూ మాల్‌లో పని చేస్తున్న ఓ యువతి అదృశ్యమైన ఘటన కే పీ హెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వివరాల ప్రకారం... కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ రోడ్ నం.5లో నివాసముంటున్న పాత్లవత్ పద్మ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె కుమార్తె పాత్లవత్ శ్రావణి (20) జూన్ 30వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో జాకీ షోరూమ్ (లూలూ మాల్) కు డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరిందని పేర్కొంది. కానీ అదే రోజున ఆమె షాప్‌కు హాజరు కాలేదని ఆ తరువాత తల్లిదండ్రులకు తెలిసింది. శ్రావణి మాయమయ్యే ముందు షోరూమ్ యజమానితో రూ.5000 అడ్వాన్స్ తీసుకెళ్లినట్లు సమాచారం. తల్లిదండ్రులు మిత్రులు, బంధువుల వద్ద విచారణ చేసినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో, శివ అనే వ్యక్తి తో కలిసి వెళ్లి ఉండవచ్చునన్న అనుమానాన్ని తల్లి పద్మ వ్యక్తం చేశారు. పిర్యాదు ఆధారంగా కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

# కుల సంఘాలకు అండగా ఉంటా

**ధర్మారం, జూలై 1 (నవభూమి ప్రతినిధి):** కుల సంఘాలకు అండగా ఉంటానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీతో పాటు మేడారంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ నెల రోజుల వ్యవధిలో బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లిలో 150కి పైగా గొర్రెలు ప్రమాదంలో చనిపోవడం బాధాకరమని మంత్రి అన్నారు. యాదవ కుటుంబాలకు 8 లక్షల 70 వేల ఆర్థిక సహాయం త్వరగా అందించామని తెలిపారు. యాదవ, కుర్మ, గౌడ, మూన్నూరు కాపుల కు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని, వీలైనంత త్వరగా స్థల పరి శీలన చేసుకోవాలని సూచించారు. ఎర్రగుంటపల్లిలో ఐటీఐ కళాశాల నిర్మిస్తా మని తెలిపారు. కలెక్టర్ మట్లాడుతూ 15 రోజుల క్రితం గొర్రెలు చనిపోగా మంత్రితో కలిసి నష్టపరిహారం విషయంలో యాదవ కుటుంబాలకు ప్రభు త్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చామని తెలిపారు. బొమ్మరెడ్డిపల్లిలో 5గురు లబ్ధిదారులకు 5లక్షల10 వేలు, చామనపల్లిలో 9 మందికి 3 లక్షల 64 వేల చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. చామనపల్లిలో ఓ పేద కుటుంబం ఇల్లు కాలిపోయిన ఘటన మంత్రి దృషికి రాగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని, మండల వ్యాప్తంగా 6 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

**బీఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు జోక్యం చేసుకోలేదు**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పదేళ్ళ అవినీతి పాలన చేసిన బీఆర్ ఎస్ పార్టీపై ఎందుకు విచారణ జరిపించలేదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రశ్నించారు. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ వేల కోట్ల అవినీతికి పాల్పడినా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారినా కేంద్ర మంత్రి అమిత్‌షా ఎందుకు విచారణకు ఆదేశించలేదో సమాధానం చెప్పాలన్నారు. ఈడీలు, సీబీఐలు మీ చేతుల్లో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ అవినీతిపై ఎప్పుడు బీజేపీ ప్రశ్నించలేదన్నారు. చట్టసభల్లో బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ మద్దతు చెబుతుందని, బీఆర్ఎస్ బీజేపీకి డీఎన్ఏ పార్టీ అయినందునే పదేండ్లు అవినీతికి పాల్పడిన బీజేపీ పెద్దలు చూసీచూడ నట్లు వ్యవహరించారని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ నేతృతంలో పేదల కోసం ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు బీజేపీ పెద్దలకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లాలని మాట్లాడిన మాటలే తప్ప ఆయన మాటల్లో చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రానికి దమ్ముంటే అవినీతికి పాల్పడి రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులపై ఇప్పటికైనా విచా రణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**అభివృద్ధి పనులు ప్రారంభం**

మేడారంలో పలు అభివృద్ధి పనులను కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామంలో 261 విద్యుత్ పోల్స్ తరలింపునకు రూ.26 లక్షలు, లూజ్ వైర్ మర మ్మతులకు రూ.14 లక్షలు, అంతర్గత సీసీ రోడ్ల కోసం 8 లక్షల రూపాయలు కేటాయించినట్లు మంత్రి తెలి పారు. మేడారం కోర్టు నుంచి కటికెనపల్లి వర కు సీసీ రోడ్డు పనులు నెల రోజుల్లో ప్రారం భిస్తామన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్య క్రమం కింద బస్సులు కొనుగోలు చేసి ఆర్టీ సీకి అద్దెకిచ్చి మహిళలు ఆదాయం సమకూ ర్చడం హర్షనీయమన్నారు.

# బీ' కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వినతి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




**ఉప్పల్ -నవభూమి:** బీ' కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మాసాబ్ ట్యాంక్ లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డికి ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల దందా జోరందుకుందన్నారు. ప్రైవేట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచిందని వివిధ బ్రాంచ్ ల సీఎస్సీ,ఐటీ,ఈఈఈ కోర్సుల సీటుకు సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల చొప్పున అమ్ముకుంటున్నాయని ఆరోపించారు. కన్వీనర్ కోటా కటాఫ్ కంటే అధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సీట్ల టెన్షన్ పట్టుకుందని, ఇదే అంశం ఇంజనీరింగ్ కాలేజీలకు కాసులు కురిపిస్తోందన్నారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను, నిబంధనలను ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని,కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే పేరొందిన ప్రైవేట్ ఇంజీనిరంగ్ కాలేజీలు నిబంధనలు గాలికొదిలి సీట్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాయని ఆరోపిస్తున్నామన్నారు. దీంతో కన్వీనర్ కోటా వర్తించని విద్యార్థుల తల్లి దండ్రులకు కన్సల్టెన్సీల ఫోన్లతాకిడి అధికమైందని. టాప్ టెన్ అంటూ కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని గాలం వేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏకంగా కాలేజీలకు తీసుకెళ్లి సీట్లు రిజర్వ్ చేయించడం బహిరంగ రహస్యంగా మారిందని ఆరోపిస్తున్నామన్నారు. కన్వీనర్ కోటా పూర్తయిన తర్వాత మేనేజ్మెంట్ కోటాను భర్తీ చేయాలి, కానీ కన్వీనర్ కోటా ప్రక్రియ కంటే ముందే.. మేనేజ్మెంట్ కోటా సీట్లు అమ్మకాలపై యాజమాన్యాలు దృష్టి సారించాయన్నారు. మేనేజ్మెంట్ల సీట్ల భర్తీలో 15శాతం సీట్లను ఎన్నారై/ఎన్నారై స్పాన్సర్డ్ కోటా లో కేటాయించాలని. మరో 15 శాతం సీట్ల భర్తీలో జేఈఈ మెయిన్ ర్యాంకర్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని,ఎంసెట్ ర్యాంకర్లకు రెండో ప్రాధాన్యం ఇవ్వాలని,ఎవరూ లేకుంటే ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా సీట్లను కేటాయించాలన్నారు. కానీ ఇవేవీ అమలులేకుండా ఇష్టానుసారం ప్రవేశాలకు తెరలేపారన్నారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను పాటించని ఇంజనీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు పెట్టి,గుర్తింపు రద్దు చేయాలని,లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు పిలుపుణిస్తామని వారు హెచ్చరించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్ జూలై 1:(నవభూమి ప్రతినిధి)** ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలిగా మైలారం పద్మ నాయకి నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ,ఈ రోజు ఎమ్మెల్యే నివాస కార్యాలయంలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగ అధ్యక్షురాలిగా శ్రీమతి మైలారం పద్మ నాయీ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతోసత్కరించిసంఘంఅభివృద్ధికి తోటి మహిళల సాధికారత కోసం కృషి చేసి సంఘంలో సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలనికోరారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయీ, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ జె.రవీందర్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ, కోటి నాయీ, షాపూర్ నగర్ నరేష్ నాయీ, నరేందర్ నాయీ, సిహెచ్. వెంకటేష్ నాయీదుండిగల్ మండలంలోని బోరంపేట నుండి మాజీ ప్రధాన కార్యదర్శి రాజు నాయీ, బోరంపేట శ్రీను నాయీ, స్వామి నాయీ, కార్తీక్ నాయీ, పోచంపల్లి సతీష్ నాయీ, మల్లంపేట్ చింటూ నాయీ, శివకుమార్ నాయీ, దత్తాత్రేయ, మురళి నాయీ సహా సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా విభాగానికి కొత్త అధ్యక్షురాలు

# సంక్షేమ సంఘాల సమష్టి కృషితోనే కాలనీలు అభివృద్ధికి సాధ్యం

- బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 1(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో, 130-సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో ఇటీవల ఏర్పాటైన పాండు బస్తీ సంక్షేమ సంఘం సభ్యులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి నేతృత్వంలో, బీఆర్ఎస్ పార్టీ విప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒక్కొక్కడి కృషికి మించినది సమిష్టి కృషి అని, సంక్షేమ సంఘాల ఐక్యత, సహకారంతోనే కాలనీల్లో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సంఘం సభ్యులు పరస్పర సమన్వయంతో పని చేస్తే అనేక అభివృద్ధి పనులను సులభంగా నెరవేర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం, నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పర మీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్, కమ్మిలి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు తమ్మిశెట్టి వరలక్ష్మి, మనుపడి సుకన్య, శ్రీశైలం యాదవ్, మహేష్, పాలేకర్ సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు బేతల రవీందర్, ఎం.డి. షాకీర్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్యం అనేది కేవలం ఒక శాస్త్రం మాత్రమే కాదు అది మానవత్వానికి అద్దం












**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూ లై 1:** ఈ ఉద్దేశంతో, డాక్టర్స్ డే సందర్భంగా మన సమాజానికి సేవలందించే వైద్యుల పట్ల మన కృతజ్ఞతను వ్యక్తీకరించడానికి లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రఖ్యాత విద్యావేత్త మరియు పర్యావరణ కార్యకర్త డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ "డాక్టర్లు మన సమాజంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు మానవత్వానికి మార్గదర్శకులుగా, ప్రాణాల రక్షకులుగా నిలుస్తున్నారు. మానవ జీవితాన్ని రక్షించడం కంటే గొప్ప సేవ ఏదీ ఉండదు" అని అన్నారు. ఈ వేడుకలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి సంగీ , ఇంచార్జి షాను డైరెక్టర్ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి , అధ్యాపకులు, మరియు తల్లిదండ్రులు భాగస్వాములయ్యారు. పిల్లలు డాక్టర్ల కోసం ప్రత్యేకంగా నమూనా వస్త్రధారణ ప్రదర్శనలు, ధన్యవాద పత్రాలు, పాటలు, నృత్యాలు చేశారు. తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ కార్యక్రమం అర్థవంతంగా జరిగింది. డాక్టర్ల పట్ల గౌరవం, మానవతా విలువలు విద్యార్థులలో పోతిపోసే ప్రయత్నం ఇది. మన ఆరోగ్య రక్షకులకు మన హృదయపూర్వక కృత

# అమ్మ అనాథగా మారింది.. కన్నతల్లిని ఇంటి నుంచి గెంటేసిన కొడుకు

**వికారాబాద్ నవభూమి ప్రతినిధి జూ లై 1:** జిల్లాలోని పరిగి మండలం నస్కల్ గ్రామంలో దారుణం జరిగింది. పోషణ భారమైందని ఎనభై ఏళ్ల వయసున్న కన్న తల్లి సత్యమ్మను, పక్షవాతంతో బాధపడుతున్న తమ్ముడు మహిపాల్ రెడ్డిని ఇంట్లో నుంచి గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి గెంటి వేశాడు. ఎనభై ఏళ్ల వయస్సులో పక్షవాతంతో ఉన్న కొడుకును తీసుకొని ఎటుపోవాలంటూ. తనకు న్యాయం చేయాలని సత్యమ్మ పోలీసులనుఆశ్రయించింది. కూతుర్లు కూడా తనను చూసుకునేందుకు ఇష్టపడటం లేదని సత్యమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. సత్యమ్మకు సంతానంగా ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉండగా అందరి పెళ్లిళ్లు అయిపోయాయి. చిన్న కొడుకు మహిపాల్ భార్య నాలుగేళ్ల క్రితం చనిపోగా... అతను పక్షవాతంతో బాధపడుతూ పొలం వద్ద గుడిసెలో నివాసం ఉంటున్నాడు. అప్పటి నుంచి సత్యమ్మ మొత్తం ఆస్థి గోవర్ధన్ రెడ్డి ఆధీనంలోనే ఉంది. సత్యమ్మ పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు అతన్ని పిలిచి గట్టిగా అడగటంతో పశ్చాతాప పడ్డ గోవర్ధన్ తల్లిని, తమ్ముని ఇంటికి తీసుకెళ్లాడు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం

■ **ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**





**కుత్బుల్లాపూర్ - జూన్ 1:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం అందించడం లక్ష్యంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రతీరోజు ఉదయం తన నివాసంలో ప్రజలకు అందుబాటులో వుంటూ వారితో ముఖా-ముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పాల్గొని డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, హౌసింగ్, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలు ఎమ్మెల్యే కు వివరించారు. ప్రతీ ఒక్కరి ఫిర్యాదును శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:"ప్రజల సమస్యలు నా సమస్యలే. ప్రతి ఒక్కరు నన్ను నమ్మి వచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత. నేను ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా విని, వారితో కలిసి సమస్యలకు శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేస్తాను. అనిచెప్పారు. ఈకార్యక్రమంలోస్థానికప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత అల్పాహార (హంగర్ రిలీఫ్) కార్యక్రమం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూ లై 1:** వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఆధ్వర్యంలో, హైదరాబాద్ పరిసర ప్రాంతాల క్లబ్‌ల భాగస్వామ్యంతో, వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం "మీల్స్ ఆన్ వీల్స్" పేరుతో సుమారు 200 మంది రోగులకు నూటి నుండి ప్రేమతో అల్పాహారం అందించబడింది.

ముఖ్య అతిథిగా మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. జిల్లా గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల ,
బహుళ కోఆర్డినేటర్ లయన్ మోహన్ రావు తీగల ,
రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సతీష్ కుమార్ కోడే ,
క్యాబినెట్ సెక్రటరీ లయన్ రామకృష్ణ చిలుకూరి ,
క్యాబినెట్ ట్రెజరర్ లయన్ అశోక్ రెడ్డి గట్టుపల్లి ,
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ రవీందర్ రావు బాచుపల్లి ,
రీజియన్ చైర్‌పర్సన్ లయన్ నర్సింహ చెరుపల్లి ,
జోన్ చైర్‌పర్సన్ లయన్ శ్రీశైలం పున్న ,
లయన్ ఇంద్రసేన రెడ్డి గుర్రం , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గ్రేటర్, రామన్నపేట, హయత్ నగర్ స్టార్స్, చిట్యాల్, నల్గొండ హైట్స్, నల్గొండ న్యూ లైఫ్, అబ్దుల్లాపూర్‌మెట్ %=ఖీజ%, చౌటుప్పల్ సేవా, చందూర్ సేవా క్లబ్బుల లు మరియు సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత విద్యావేత్త మరియు పర్యావరణ శ్రేణి నాయకుడు, లయన్ డా. కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి , లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 యూత్ ఎంపవర్‌మెంట్ చైర్‌పర్సన్గా హాజరై మాట్లాడుతూ: "మీల్స్ ఆన్ వీల్స్" వంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం. ఆసుపత్రికి వచ్చే రోగులు మరియు వారితో ఉన్న సజీవులు ఈ ఉచిత అల్పాహారాన్ని హృదయపూర్వకంగా ఆస్వాదిస్తున్నారు. సేవ చేయడమే నిజమైన మానవతా ధర్మం" అని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అన్ని క్లబ్బుల సభ్యులకు, భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.
లయన్ సిద్దప్ప నూలరామన్నపేట
లయన్ రవీందర్ రావు బాచుపల్లి
నల్గొండ గ్రేటర్, మీల్స్ ఆన్ వీల్స్ టీం












# భీక్యతండాలో ఘనంగా సీత్లా వేడుక

**కారేపల్లి, నవభూమి, జూలై1:** కారేపల్లి అప్పాయిగూడెం పంచాయతీ బీక్యతండాలో మంగళవారం సీత్లా(దాటోడీ) పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాడిపంటల సమృద్ధికి బంజార గిరిజనులు ఈ దాటోడి వేడుకను నిర్వహించటం ఆనవాయితీ. గిరిజనులైన లంబాడీలు (బంజారాలు) పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ. ఆ రోజు సీత్లా భవానీని పూజిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా భవానీ దేవత కాపాడుతుందని బంజారాల నమ్మకం. ఆషాఢమాసంలో మంగళవారాలలో ఈ పండుగను జరుపుతారు.

## ఇందిరమ్మ ఇళ్లు వచ్చేనా?

### మంత్రి ఆదేశాలతో కరీంనగర్ నియోజకవర్గ ప్రజల్లో ఆశలు

### నేతల మధ్య సమన్వయం కుదిరేనా

### ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటయ్యేనా

**కరీంనగర్ నవభూమి ప్రతినిధి జులై 1:** గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి నిర్మాణాలు కూడా చేపట్టి వేగవంతంగా పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీతోపాటు మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. దీంతో కరీంనగర్ నియోజకవర్గంలో ఒకవైపు ఆశలు చిగురిస్తుండగా.. మరోవైపు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం అమలు వ్యవహారం సజావుగా సాగుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీతోపాటు కార్పొరేషన్లు, పట్టణాలపై దృష్టి సారించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. స్థానికంగా కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు ఒకింత అనుమానాలకు కూడా గురిచేస్తున్నాయి.

**ఏర్పాటు కాని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ**

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే కరీంనగర్ కార్పొరేషన్ కూడా ఉన్నది. కరీంనగర్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. ఆ కమిటీ లబ్ధిదారుల జాబితాను గుర్తిస్తేనే ఇళ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలు ఇస్తారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో గ్రామ పంచాయతీల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేస్తోంది. తొలి విడతలో ప్రయోగాత్మకంగా కరీంనగర్ రూరల్ మండలంలో కొత్తపల్లిలో 230 ఇళ్లు మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ ఇళ్ల నిర్మాణ పనులు మాత్రమే కొనసాగుతున్నాయి. కమిటీ లేని కారణంగా మరో 3,270 ఇళ్లకు లబ్దిదారుల గుర్తింపు పూర్తికాకపోవడంతో మంజూరు ఉత్తర్వులు వెలువడలేదు.

**స్పందించని మంత్రులు**

జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పుడు మే 29న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జిల్లా రాష్ట్రంలో 8వ స్థానంలో ఉందని, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు కాకపోవడంతో అక్కడ 3270 ఇళ్ల మంజూరు ఇవ్వలేకపోయామన్నారు. వాటిని మంజూరు చేస్తే జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇద్దరు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ స్పందించలేదు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టి జూన్ 22న జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోనూ ఇందిరమ్మ ఇళ్ల ప్రస్తావన రాగా అధికారులు అదే విషయాన్ని మళ్లీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయనా స్పందించలేదు.

**ఆధిపత్య పోరే కారణమా...?**

ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మధ్య ఆధిపత్య పోరుతోనే కరీంనగర్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటుపై ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకోలేకపోయారని ప్రచారం జరిగింది. జిల్లాలోని చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడంతోపాటు ఇళ్ల నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బీఆర్ఎస్‌కు చెందిన గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు సూచించినవారినే ఇందిరమ్మ కమిటీల్లో నియమిస్తున్నారు. ఇక్కడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీలకు సభ్యుల పేర్లతోపాటు మరికొన్ని పదవుల కోసం ప్రతిపాదనలు చేస్తూ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జాబితా పంపించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా పట్టణంలోని 60 డివిజన్లలో ఇందిరమ్మ కమిటీల్లో చేర్చాల్సిన వారి పేర్లను ఇచ్చారు. వీరిలో పురుమల్ల శ్రీనివాస్ మంత్రి పొన్నంపై ఆరోపణలు చేసి సస్పెన్షన్‌కు గురయ్యారు. సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి కి మంత్రి శ్రీధర్‌బాబు అనుచరుడని పేరుంది. వీరిద్దరిపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సదాభిప్రాయం లేకపోవడంతో వారి ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఈ విషయంలో ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉన్నది.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

- అర్హమైన అన్నింటికి సానుకూల పరిష్కారం
- భూభారతి పోర్టల్‌లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 1:** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్ గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ఇందులో 8,27,230 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోభూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్లలో లోపాలు పిపిబి, ఆర్వోఆర్, నాలా, ఆర్ .ఎస్ .ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టుకేసులు, పోడుభూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్ మూలంగా తెలంగాణ ప్రజానీకం ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొన్నసమస్యలు కళ్లకుకట్టినట్లు కనబడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్థ పూరితమైన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామని ప్రకటించారు. కింది నుంచి పై స్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అంకితభావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు.

### తెలంగాణ శాసన మండలి సభ్యుడు డా. అద్దంకి దయాకర్‌ను

## మర్యాదపూర్వకంగా కలిసిన మహాజన రాజ్యం పార్టీ శ్రేణులు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 1:** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ ప్రజాస్వామిక, సామాజిక సేవా దిశగా సుపరిచితుడైన శాసన మండలి సభ్యుడు డా. అద్దంకి దయాకర్‌ని మహాజన రాజ్యం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం భాగంగా రాజకీయ, సామాజిక సమకాలీన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. పాత జ్ఞాపకాలను పరస్పరం గుర్తుచేసుకుంటూ, సానుకూల మంత్రన జరిగింది.

ఈ సమావేశంలో మహాజన రాజ్యం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి ఎద్దు సుధాకర్ బాబు, జాతీయ సమన్వయకర్త షేక్ అమీన్ పీరా, కేంద్ర కమిటీ సభ్యురాలు శ్రీమతి షేక్ హుమేర, జాతీయ సలహాదారు పడిగల పెద్దనాగరాజు తదితరులు పాల్గొన్నారు. డా. దయాకర్ జీవిత భాగస్వామి కూడా ఈ సందర్భంగా హాజరయ్యారు. కార్యక్రమ ముగింపులో, పరస్పర గౌరవం చిహ్నంగా డా. అద్దంకి దయాకర్‌కి మహాజన రాజ్యం పార్టీ నేతలకు శాలువాలతో సత్కారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంగటి మనోహర్ మాట్లాడుతూ: "మన సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రాతినిధ్యం కల్పించేలా, అన్ని కులాల, మతాల, వర్ణాల ప్రజల అభ్యున్నతిని ఆశించే ప్రజాస్వామిక విధానానికి ఇది నిఘంటువు." అంతేగాక, "మన భవిష్యత్ కోసం నూతన ప్రజాస్వామిక విప్లవం అవసరమని" పేర్కొంటూ, బుద్ధవంధనాలతో సందేశం ముగించారు. జై భీమ్ – జై రాజ్యాంగం, ప్రజల ప్రభుత్వమే మన లక్ష్యం, జారీచేసింది: సంగటి మనోహర్, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక జాతీయ కన్వీనర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి కడప, ఆంధ్రప్రదేశ్

## తెలంగాణలో అమిత్ షా పర్యటన షెడ్యూల్

**నిజామాబాద్: నవభూమి ప్రతినిధి జులై 1:** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. రేపు(ఆదివారం) నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. అమిత్ షా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు రేపు(ఆదివారం) ఉదయం 11:25లకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్‌నగర్‌లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు.
మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంటేశ్వర్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2: 45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు.